

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు గురువారం 9-2-89 సంపుటం:75 సంచిక:310 పుటలు:8 వెల:రు. 1.10 పైసలు

31 మంది రాష్ట్రమంత్రుల రాజీనామా

గవర్నర్ ఆమోదం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 8:
ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు వూహించని తీరులో బుధవారంనాడు నాగు 31 మంది రాష్ట్ర మంత్రుల నుంచి రాజీనామాను స్వీకరించి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషికి సమర్పించాడు.

రాష్ట్రమంత్రి వర్గం నుంచి 31 మంది మంత్రులు చేసిన రాజీనామాలను ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సలహా మీద గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్‌జోషి అమోదించారు.

శ్రీ ఎన్టీఆర్ రాజీనామాలను స్వీకరిస్తున్నారన్న విషయం తెలిసిన వెంటనే శ్రీ రాజేశంగౌడ్ హుటాహుటిన రాజధానికి బయలుదేరుతున్నారు. అయితే ఆ రోగానే ముఖ్యమంత్రి రాజీనామాలను గవర్నర్‌కు సమర్పించారు.

ఇవాళ ఉదయం ఎన్టీపోంలో చర్చలు ముగిసిన వెంటనే మధ్యాహ్నం అదిస్ లోని నివాసగృహంలో మంత్రిమండలి సమావేశాన్ని ఏర్పరచి రాజీనామాలు స్వీకరించారు.

ఇదివరకూ వెల్లడయ్యే చేసిన రాజీనామా పత్రాలను మంత్రులకచ్చు అందరూ సంతకాలు చేయించారు. ఆ తర్వాత సాయంకాలం 4.45నిలకు శ్రీ ఎన్.టి.ఆర్ రాజ్‌భవన్‌కు వెళ్ళి రాజీనామాలను అందజేశారు.

అయితే ఈ రాజీనామా లేఖలు గవర్నర్‌కు సమర్పించిన విషయాన్నీ, మంత్రులనుంచి రాజీనామా లేఖలు స్వీకరించిన విషయాన్ని ధృవీకరించటానికి ముఖ్యమంత్రి నిరాకరించాడు.

మధ్యాహ్నం మంత్రిమండలి సమావేశం జరిగిన తర్వాత, రాజ్‌భవన్ నుంచి తిరిగివెళ్తున్న తరుణంలో విలేకరులు కలుసుకొనేందుకు ప్రయత్నించినా ముఖ్యమంత్రి నిరాకరించి కేవలం నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు.

అనుకోని విధంగా ఉదయంనుంచీ రాజకీయవర్గాల్లో వివరీతమైన సందడి ఏర్పడింది.

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఉదయం నుండే వూహాగానాలు మొదలయ్యాయి. ఈ కారణంగా ఉదయం 7గంటలకంతా మంత్రులందరికీ వర్తమానంపంపారు. మధ్యాహ్నం ఒంటిగంటకంతా మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారన్న పాల్గొన మని దాంతో మంత్రులంతా హడావుడిగా, కంగారుగా ముఖ్యమంత్రి నివాసానికి వచ్చారు. సమావేశం జరుగుతున్నంతసేపు మంత్రులంతా చాలా దిగులుగా వున్నప్పటికీ మొహాలపై నవ్వు పులుముకుంటూ బైటకు వచ్చారే గానీ విలేకరులతో మాట్లాడలేదు

అయితే ఇదే తరుణంలో పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ చంద్రబాబు నాయుడు విలేకరులతో కొంతసేపు సిగ్నాపాటి చెప్పారుతూ "ఇవాళ్టికైతే మంత్రివర్గ విస్తరణ వుండదేమో" అని చెప్పారు.

అయితే ఆ తర్వాత మంత్రులు ఒకరి తర్వాత మరొకరు బైటకొస్తూ కూడా విలేకరులతో విషయాలు చెప్పేందుకు జంకారు. జట్టుజట్టుగా ఒకే కారులో కూర్చొని వెళ్ళిపోయారు.

శ్రీ వసంతనాగేశ్వరరావు మాత్రం మాట్లాడుతూ, మేమంతా బాగానేవున్నాం. అని మాత్రం చెబుతూ కారెక్కి వెళ్ళిపోయారు.

రాష్ట్రమంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి పదవులు దక్కుతాయో, ఎవరెవరుకోల్పో తారోనన్న ఉత్కంఠత శ్రీ.దే. వర్గాల్లో బాగా నెలకొని వుంది.

శ్రీ యు తు లు వడ్డిరంగారావు, వివేకానంద, అప్పలనాయుడు, అనం రామనారాయణరెడ్డి, సత్యనారాయణలను మంత్రివర్గంలో తీసికునే ఆలోచన వుంది వెంటనే రాజధానికి రమ్మని ముఖ్యమంత్రి వర్తమానం పంపారనీ, అయితే వాడు రాలేక పోయారని తెలిసింది.

ఇప్పుడంతా ఎన్టీఆర్...

"ఇప్పుడంతా ఎన్టీఆరే. ప్రభుత్వము లేదు, మంత్రులులేరు. ఇలా మమ్మల్నంతాసస్పెన్స్‌లో పెట్టేసేఆయన ఢిల్లీకివెళ్ళిపోయాడు" అని ఒక మంత్రి వ్యాఖ్యానించాడు.

ఎన్.జి.ఓ.లకు 53 రోజుల సమ్మె జీతం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 8:
ఉద్యోగులకు 53 రోజులకు సమ్మె కాలానికి వేతనం ఇవ్వడానికి సుముఖత వ్యక్తంచేస్తూ, వారి మొత్తం 37 డిమాండ్లను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి. ముగ్గురు సీనియర్ కార్యదర్శులతో కమిటీని ఏర్పాటు చేశారు.

ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సంతానం, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఆర్. కమలనాథన్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ వైద్యానాథ అయ్యర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఉద్యోగుల కోర్కెలను పరిశీలించి కమిటీ ఈనెల 13వ తేదీకి నివేదిక సమర్పిస్తుంది.

ఉద్యోగాలు, ఉపాధ్యాయులలో కలిపి మొత్తం 10 లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంయుక్త కార్యాచరణ కమిటి నాయకులతో బుధవారంనాడు చర్చలు జరిపిన సందర్భంగా ముఖ్యమంత్రి తన కమిటీ నియామకాన్ని ప్రకటించారు.

37డిమాండ్లపై సుమారు గంటన్నర సేపు ఏంతో సౌహార్దాపూర్వకంగా చర్చలు జరిగాయని సంయుక్త కార్యాచరణ కమిటిఅధ్యక్షుడు ఆంధ్ర ఎన్.జి.ఓల సంఘం అధ్యక్షుడు శ్రీపి.వి.రమణయ్య ప్రెస్టో అధ్యక్షుడు, కమిటి ఉపాధ్యక్షుడు శ్రీవి.మోహన్‌రెడ్డి, రెజిస్ట్రేషన్ జనరల్ శ్రీవి.స్వామినాథన్ విలేకరులకు తెలిపారు.

కార్యాచరణ కమిటి ఉపాధ్యక్షులు శ్రీజస్టయ్యనాయుడు, శ్రీవి.హెచ్.చంద్రరావు, శ్రీకె.నారాయణ, శ్రీఎల్. రాజు చంద్రారెడ్డి, శ్రీఎ.కృష్ణారెడ్డి, శ్రీకె. చంద్రయ్యలతో సహా మొత్తం 13 మంది కార్యవర్గసభ్యులు పేరిత సంఘాలకు చెందిన ప్రతినిధులతో సహా మొత్తం 30 మంది ఈ చర్చలలో పాల్గొన్నారని వారు వివరించారు.

53రోజుల సమ్మె జీతం ఇవ్వడంతో పాటు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు స్వంత రెవిన్యూ డివిజన్ల నుంచి బదిలీలు జరిపే చేసిన జి.వోలను రద్దు చేయడం. బదిలీల పూర్తి చేసిన పూర్తికాలం కంటింజెంట్ ఉద్యోగులకు నాల్గవ తరగతి ఉద్యోగులతో సమానంగా 740బేసిక్ వేతనం ఇవ్వడం, వంటి కోర్కెల గురించి చర్చించినట్లు వారు తెలిపారు.

నాల్గవతరగతి ఉద్యోగులకు మండల స్థాయి వరకు, యూనిఫారాలు ఇవ్వాలని. ప్రాజెక్టుల్లో పని చేసే వారికి ఈ సౌకర్యం కల్పించాలని పంచాయతీ రాజ్ పంపిణీల్లో పనిచేసే పార్ట్‌టైం, కంటింజెన్సీసిబ్బందికి నాలుగవ తరగతి ఉద్యోగుల జీతం ఇవ్వాలని కోరామని చెప్పారు.

రిక్రూట్‌మెంట్ గ్రాట్యూటీని 36 వేల నుంచి 50 వేలకు పెంచాలని రిక్రూట్ ఉద్యోగులకు 1986 జూలై ఒకటవ తేదీ నుంచి రావలసిన డి.ఏలను చెల్లించాలని పైగా ప్రత్యేక వేతనంపై డి.ఏ ఇవ్వాలని కోరామని చెప్పారు.

ఈ డిమాండ్లన్నింటిని ప్రభుత్వం నెరవేర్చ గలదని ఆమోదంలో అభావంతో ఉన్నట్లు నాయకులు ప్రకటించారు. మొత్తం డిమాండ్లను ఆమోదించడం వల్ల ప్రభుత్వానికయ్యే వ్యయం 46కోట్ల రూపాయలు ఉంటుందని 53రోజుల సమ్మె కాలానికి జీతం ఇవ్వడం వల్ల 2కోట్ల రూపాయలు వ్యయమవుతుందని వారు తెలిపారు.

ఈ జీతం ప్రభుత్వం చెల్లిస్తే సమ్మె కాలంలో ప్రభుత్వం నష్టపోయిన పని గంటలను రోజుకొకగంట చొప్పున అదనంగా పనిచేసివర్తీ చేస్తామని చెప్పినట్లు నాయకులు వివరించారు.

ఇకమీద అలా జరగదు

ప్రభుత్వం ఎప్పుడే ఉత్తర్వు జారీ చేసి ఏ సౌకర్యాలను తీసివేస్తుందో, ఏ చర్యలు తీసుకుంటుందోనని 10 లక్షలమంది ఉద్యోగులు భయాందోళనలతో బతుకుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనివిధంగా ఇకమీద అలా జరగడానికి వీలులేకుండా చూస్తామని హామీఇచ్చారని శ్రీ వి. స్వామినాథన్ తెలిపాడు.

డి.ఏ. ప్రకటించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని ఈ పత్రికలలో వచ్చిన వార్తల ప్రస్తావించగా అది నిజం.

అయితే అన్నికిమాండ్ల పాటు డి.ఏ. చెల్లించే కూడా మాకు స్వయం చెప్పారని ఆయన

13వతేదీన సంయుక్త కార్యాచరణ నిధులు



దమ్ముంటే ప్రాసిక్యూట్ చేయండి

బెంగుళూరు, ఫిబ్రవరి 8:
జనతాపార్టీ నాయకుడు శ్రీ సుబ్రమణ్యంస్వామి తనపై చేసిన విదేశీ కాశ్మీర అరోపణలకు సంబంధించి తనను ప్రాసిక్యూట్ చేయాల్సిందిగా జనతాదళ్ ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణహెగ్డే ఈ రోజు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి సవాలుచేశాడు.

తనకు దాదాపు దీపంతో అక్రమ విదేశీ కాశ్మీరాలున్నాయని డాక్టర్ స్వామి చేసిన అరోపణ రుజువయితే, అందులో ఉన్న మొత్తాన్ని ప్రధానమంత్రి సహాయనిధికి విరాళంగా ఇచ్చేస్తానని తెలిపాడు.

ఆయన చెప్పాడు.

ముఖ్యమంత్రిగా పలు కుంభకోణాల ద్వారా ధనము చాలా ముడుపులు మట్టాయని డాక్టర్ స్వామి చేసిన అరోపణలపై ఎదురుదాడి చేయడాన్ని సన్నాహాలు పూర్తిచేస్తున్నానని ఆయన తెలిపాడు.

సియాచిన్ ఖాళీచేయండి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 8:
పొరుగింట ప్రజాస్వామ్య వాతావరణం నెలకొన్నదన్న మురిపెం తీరకముందే, అనుమానాల హద్దులు చెరిగిపోయి స్నేహం వరదలై పారుతుందన్న కలల నుండి తేరుకోకముసుపే-పాకిస్తాన్ హృదయ కవాటాల నుండి వికృత రూపాలు బయటపడటం మొదలయింది.

అణ్వాయుధాల తయారీకి పాకిస్తాన్ అన్ని హంగులనూ సమకూర్చుకున్నదని అనుకున్నప్పుడు బాంబులు తయారు చేయగలదని అమెరికాలోని పాకిస్తాన్ రాయబారి సాధికారికంగా వాషింగ్టన్‌లో ప్రకటించారు.

సియాచిన్ మంచు చరియల ప్రాంతం నుండి భారత సేనలు వెనుదిరిగితేనే స్నేహానికి అర్థమంటూ పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో ఒక విసురు విసిరారు.

భారత తన సైన్యాలను సియాచిన్ మంచు చరియల ప్రాంతం నుంచి నిజా పప్పందం జరగడానికి ముందు స్థిరపడిన స్థావరాలను వుపసంహరించుకుంటే రెండు దేశాల మధ్య మంచి అభివృద్ధి హద్దులు సంబంధాలు నెలకొనడానికి సహాయ పడినట్లవుతుందని పాకిస్తాన్ ప్రధాన మంత్రి బెనజీర్ భుట్టో సూచించారు.

రెండుదేశాల మధ్య సంబంధాలలో యీ సియాచిన్ వ్యవహారం అనవసరంగా విరాళ కలిగించేదిగా తయారయిందని అమె కొన్ని లిఖిత ప్రశ్నలకిచ్చిన సమాధానాలలో స్పష్టంచేశారు. ఆ ప్రాంతంలో శాంతి స్థాపనకు మంచి రోడుగు సంబంధాలకు యీ సమస్య త్వరగా పరిష్కారం కావాలని సూచించారు.

రెండు దేశాల రక్షణకార్యదర్శులు నాలుగు విడతలు చర్చలు సాగించారని, నిజా పప్పందానికి అనుగుణంగా పరిష్కారం కోసం మళ్ళీ కలుసుకోదలుస్తారని చెప్పారు.

పరిస్థితిని ఏఒక్కరూ మార్చ చేయడానికి వీలులేదని నిజా పప్పందం నిర్దేశిస్తున్నదని కనుక పప్పందం మేరకే యీ సమస్య శాంతంగా పరిష్కారం కావాలని కోరుకున్నామని వివరించారు.

ఈ ఒక్కటే నిజా పప్పందం పుల్లంఘనకు నిదర్శనమని, పైగా యిదే మొదటిదని తెలిపారు. కనుకనే భారత పైన్యాలు వుపసంహరించ బడాలని అడుగుతున్నామన్నారు.

భారతతో ద్వైపాక్షిక చర్చలపేమీ నిజా పప్పందంద్వారా అంగీకరించిన మేరకే దాని అర్థం చేసుకోవలసి వుంటుందని అన్నారు.

కాశ్మీర్ వ్యవహారాన్ని అంతర్జాతీయ సమావేశంలో పాకిస్తాన్ ప్రస్తావిస్తూనే వుంటుందని ప్రకటించారుగదా! అని ప్రశ్నించగా అమె నిజా పప్పందం రెండుదేశాల మధ్య సమస్యలు పరిష్కరించడానికి అద్భుతమయిన ప్రాతిపదికనిస్తున్నదన్నారు.

"పప్పందం సూత్రాలకు ఉభయ దేశాలు బద్ధులై వుండాలి. అంటెవారిగా సమస్యలు పరిష్కరించుకునేందుకు యీ పప్పందం తగు వీలు కల్పిస్తున్నది. అదిన ప్రజేని గుర్తించి పాటించడానికి రెండు దేశాలు అంగీకరించాయి. అయితే తమ తమ వాదనలకు భంగకరంగా వుండే విధంగా మాత్రం పప్పుకోలేదు.

ఈరోగ శ్రీమతి సుప్రియా దాదర్ మాట్లాడుతూ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చెయ్యడం, కంట్రోలు రూమ్ ఇన్స్పెక్టరు నగలు దొరికిన విషయాన్ని వారికి తెలియచేయడం క్షణాలమీదజరిగిపోయాయి.

శ్రీమతి సుప్రియా కంట్రోల్ రూమ్‌కు వెళ్ళి తన నగలను తీసుకున్నారు. అమె పోలీసుల దొరకడ. ఆపోలీసులు నిజాయితీని మెచ్చుకున్నారు.

వాషింగ్టన్, ఫిబ్రవరి 8
పాకిస్తాన్ అణ్వస్త్రాలను అభివృద్ధి చేయడం కోసం నిర్ధరంగా ఉంది. కాని అణ్వాయుధాలను తయారు చేసి నిల్వ ఉంచడానికి కాదని, వీటి కంతా దాదాపు రెండేళ్ళలో ఒప్పందం కుదుర్చుకోవటం ముఖ్యమని అమెరికా లోని పాకిస్తాన్ రాయబారి జంషీద్ కె.ఎ. మార్కెర్ టి.వి.లో మాట్లాడుతూ అన్నాడు.

బి.57నాటో దేశం బాంబు దిగుమతి చేసుకున్నాడు. ఎఫ్. 16 అమెరికా యుద్ధ విమానానికి అణ్వస్త్రాలను 915కి.మీ పరిధిలో విసరగలదు. 5443కి.లో బరువును ఈ విమానం మోస్తుంది. మిరేజ్-3కి 4700కి.జి అణ్వస్త్రాలను మోసే శక్తి ఉంది. 1200కి.మీపరిధిలో ఏస్థావరాన్నయినా నుడిచి చేస్తుంది. మిరేజ్ - 5కి 650కి.మీ. నుంచి 1300కి.మీ పరకు బాంబులు వేసే శక్తి ఉంది.

అమెరికా తయారు చేసే అణ్వాయుధం 4500కి.లో కాగా అలీనదేశాల్లో పాక్ 800కి.లో బరువు న్న అణ్వస్త్రాలు తయారు చేసే శక్తిని ముందుగా ఈ 40ఏళ్ళలో సాధించింది.

రాయబారి ప్రకటన

సాగరజలాలను జల్లెడపట్టాలి

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 8:
సముద్ర జలాలలో దాగివున్న సహజ వనిజ నిక్షేపాలను కనుగొనుటకు శాస్త్రవేత్తలు దృఢ సంకల్పంతో కృషి చేయాల్సిన అవసరత వుందని కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖ సహాయమంత్రి శ్రీ కె.ఆర్. నారాయణన్ చెప్పారు.

బుధవారంనాడు ఇక్కడ భారత భూగోళిక శాస్త్ర విభాగ రజతోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన "భారత దేశంలోభూగోళిక పరిశోధన పురోగతి" అనే సెమినార్‌ను మంత్రి ప్రారంభించారు.

భూగోళిక శాస్త్రవేత్తలు భూమిపై లభ్యమవుతున్న అన్ని రకాల వనరులను వినియోగించుటవల్ల భూసారం తగ్గిపోతుందని, వృక్ష సంపద క్షీణించిపోతుందని శ్రీ నారాయణన్ అవేదన వ్యక్తంచేశారు. భూగోళిక శాస్త్రవేత్తలు భూమిపై చేస్తున్న పరిశోధనలు తగ్గించి, సముద్ర నిక్షేపాలపై దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు సుద్దేశించి అయన ప్రసంగించారు.

భూసముద్ర వన్నరులను సమర్థవంతంగా వాడుకోవాలని అయన భారత దేశ శాస్త్రవేత్తలను విజ్ఞప్తి చేశారు. భూభాగాన్ని త్రవ్వకాలనుంచి రక్షించి, వృక్ష సంపదను పెంపొందించాల్సిన బాధ్యతను విస్మరించకూడదని, రాయేరుకు సముద్ర నిక్షేపాలపై పరిశోధనకు పూనుకోవాలని అయన కోరాడు.

భూగోళిక శాస్త్రం, ఇతర అన్ని శాస్త్రాలలో అవినాభావ సంబంధం కలిగి వుందని, సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని, వనరులను ఉపయోగించాలని మంత్రి శాస్త్రజ్ఞులకు చెప్పాడు.

సమాజానికి ప్రయోజనం చేకూరి నప్పుడే శాస్త్రం ప్రయోజనం నెరవేరినట్లవుతుందని మంత్రి తెలిపారు. సాంఘికశాస్త్రంలో సంబంధం కలిగిన భూగోళికశాస్త్రానికి సమాజ శ్రేయస్సు ముఖ్యమని అయన శాస్త్రజ్ఞులకు సూచించాడు.

1988 డెసెన్నియల్ అవార్డుకు తాత్రీయ భూగోళికశాస్త్రపరిశోధనసంస్థకు చెందినశ్రీ జి. వరదరాజన్‌కు, 1988 కృష్ణన్ మెడల్ అవార్డును అహ్మదాబాద్ భౌతికశాస్త్రపరిశోధనశాలాపరిశోధకుడికి చెందిన డాక్టరు ఎ. కె. సింఘ్వికి, కేంద్రమంత్రి అందజేశారు.

ఒ.యన్.జి.సి చైర్మన్ కల్నల్ ఎస్.పి. బాహా ఈసెమినార్‌లో ప్రసంగిస్తూ ఇటీవల గోదావరి, కృష్ణవ్యాలీలలో బయట పడిన సహజ చమురు వాయువునిక్షేపాలనుఇప్పటికే రూ1000 కోట్లు వెచ్చించామని, రానున్న 5 సంవత్సరాలలో తమ పెట్టుబడి తమ చేరుకుందగందని తెలిపారు.

ఈ సెమినార్‌కు డాక్టర్ ఎ.పి.మిత్ర అధ్యక్షత వహించగా, డాక్టర్ డి. అత్యతరావు కార్యవర్గ నిక్షేపిక ప్రసంగపెట్టారు. రాంతా ప్రొఫెసర్ బి.కె. గౌర్ స్వాగతం పలికారు.

రు 200కోట్ల ఆస్తి దగ్ధం

తంతీగడ్, ఫిబ్రవరి 8:
పంజాబ్‌లోని రోపార్‌జిల్లా మోహాలిలో కేంద్రప్రభుత్వం ఆజమాయిషీలోని సిమీకండక్టర్ లిమిటెడ్ (ఎస్.సి.ఎల్.)లో బుధవారం ఉదయం ఒక పెద్ద అగ్నిప్రమాదం సంభవించి రు. 200కోట్ల విలువచేసే ఆస్తి దగ్ధమయింది.

ప్రమాద కారణాలు వెంటనే తెలియరాలేదు. సీనియర్ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు.



ఎన్.జి.ఆర్.ది రజతోత్సవాల్లో కేంద్ర మంత్రి శ్రీనారాయణన్ బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

అక్షరమాల

హనుమంతులు చేరినాడు
జనతను పడద్రోసిరి
స్వామిగణం బయలుదేరి
చిచ్చును రాజేసిరి

దాదడానికేమున్నది?
కాంగీయుల పాపులు,
ఏ పాటుకు అ లయలో
వేస్తారోయ్ దరువులు

-సుధుడి

అణుబాంబురెడి

అనుకుంటే

అణుబాంబు అనుకుంటే వాషింగ్టన్, ఫిబ్రవరి 8
పాకిస్తాన్ అణ్వస్త్రాలను అభివృద్ధి చేస్తున్నాడు.

బావిలో "పడిన" గర్భిణి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8:

కట్నంకోసం, కనికరంలేని కసాయి భర్త జారిగుండెలేని అత్త మాటలు, మాయ నెలల గర్భిణి అయిన తన కూతుర్తె కుసుమను నిర్దాక్షిణ్యంగా బావిలోకి తోసేశారని కుసుమతల్లి శ్రీమతి లక్ష్మీరాజ్యం బుధవారంనాడు ఉస్మానియా ఆస్పత్రిలో ఆరోపించింది.

ఈ దుర్ఘటన సోమవారం రాత్రి మెదక్ జిల్లాలోని ఇస్నాపూర్ గ్రామంలో జరిగింది.

కుసుమ ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో ప్రమాద పరిస్థితిలో చికిత్స పొందుతోంది.

విషాదకరమైన ఈ కేసులో శ్రీమతి లక్ష్మీరాజ్యం చెప్పిన వివరాలు ఇంకా ఇలా ఉన్నాయి.

బి హెచ్ ఇ ఎల్ లో పని చేసే శంకరరావుతో కుసుమ పెళ్ళి గత ఏడాది అయ్యింది మిలట్రీలో పని చేసి తిరిగి వచ్చిన అతడికి 40వేలు కట్నంయిచ్చి కుసుమను అత్తవారింటికి పంపాడు. మిలట్రీ అల్లుడురదా మంచివాడై ఉంటాడనుకుని కుసుమ తరచువాడు అతడు ఏం అడిగినా కాదనకుండా యిస్తూ వచ్చాడు.

అయితే గత ఆరునెలలుగా బాగా బాగి యింటికి వచ్చే భర్త శంకర్ ప్రవర్తన మారడంతో కుసుమ విలవిలాడిపోయింది.

పెళ్ళయిన కొత్తలో ఎంతో మృదువుగా వుండి శంకర్ ఒక్కసారి, బండరాయిగా మారి భార్యను ఏదో మిషతో తన్నడం కొట్టడంవంటివి చేసేవాడట.

"ఇంకో 20వేలు తెస్తే నిన్ను నా దగ్గిర ఉంచుకుంటాను డబ్బు లేకపోతే పుట్టింటికిపో..... నువ్వు నాకవసరంలేదు....." అంటూ 'కుసుమ'ను చిత్ర హింసలు పెట్టేవాడుట. ఈ బాధలన్నీ ఆమె తల్లికి చెప్పుకుని బోరున విలవిలేడేడట.

పెద్ద మగ దిక్కులేని కుసుమ వుట్టింటి వాడు అల్లుడి దుందుకుడు చేష్టలన్నీ చూస్తూ కరిగిపోవారే కాని ఏం చెయ్యలేక పోయాడు.

చివరికి సోమవారం రాత్రి "కుసుమ బావిలో పొరపాటున పడిపోయింది అని ఆమె భర్తతనకు కబురు పెట్టడంతో కాసువెళ్లానికి అప్పటికే ఆమెను బావిలోంచి బయటకు తీశారని కుసుమ తల్లి వివరించింది.

ఆటో డ్రయివరు నిజాయితీ

మాయలకు, మోసాలకు ప్రతీకలు నిలిచే ఆటోడ్రయివర్లలోకూడా అత్యంత నిజాయితీపరులు ఉంటారనే సత్యాన్ని బుధవారంనాడు అనంతరావు అనే ఆటో డ్రయివరు నిరూపించాడు.

పోలీసు కంట్రోలురూమ్ ఆన్స్పెక్టర్ శ్రీరాములు చొరవతో 30వేల రూపాయల విలువచేసే బంగారునగలు పోగొట్టుకున్న శ్రీమతి 'సుప్రియారాణి' తిరిగిపొందాడు.

అప్పిగూడ సుంచ నల్లకుంటకు ఆటోలో వచ్చిన శ్రీమతి సుప్రియా తన బ్యాగ్‌ను పొరపాటున ఆటోలో మరచిపోయింది.

అయితే నిజాయితీగల (ఆటో నెం. ఏటిటి 2851) ఆటో డ్రయివరు శ్రీ శ్రీ అనంతరావు ఆ బ్యాగుతో సహా పోలీసుకంట్రోలురూమ్‌కు పోయి ఇన్స్పెక్టర్ శ్రీ రాములకు అప్పగించాడు.

శ్రీ అనంతరామ్‌కు కానుకగా రూ. 100 యిచ్చారు.

తెలుగుదేశం ఆదరణకు ఇది తార్కాణం

కర్నూలు, ఫిబ్రవరి 8:

గుడ్విల్లర్. నాయకత్వంలో తెలుగుదేశం పార్టీవందేముందరుగు పేస్తున్నదని కర్నూలు జిల్లాలో పార్టీ అభివృద్ధి ఎంతగానో సాగిందనీ అందుకు తార్కాణం ఉయ్యాలవాడ మండల ప్రజా పరిషత్ ఎన్నికేనని రాష్ట్రపురపాలక శాఖా మంత్రి,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలవడానికి కృషి చేసిన మంత్రులకు, పార్టీ శాసన సభ్యులకు పార్లమెంటు సభ్యులకు, కేంద్ర సహకార బాంకు అధ్యక్షులకు మండల పార్టీ అధ్యక్షులకు, ప్రజలకు శ్రీ మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ గెలుపు పార్టీ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణే అని ఆయన అన్నారు.

అదృశ్యం అవుతున్న సైబీరియా కొంగలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:

ఏటా శీతాకాలంలో రష్యానుండి భరత్‌పూర్ అభయారణ్యానికి వచ్చే సైబీరియా కొంగల సంఖ్య తగ్గిపోతూ వస్తోందని పక్షి శాస్త్రజ్ఞులు ఆందోళన చెందుతున్నారు. గత రెండేళ్ళలో 38 దాకా వచ్చేవి. ఇప్పుడు ఆసంఖ్య 23 దాకా దిగిపోయింది.

అయితే పరిస్థితి అనుకున్నంత ఆందోళనకరంగా లేదు. ఉపగ్రహం ఈ పక్షుల వలస మార్గాన్ని గుర్తిస్తే వీటి రక్షణ, పెంపు మెరుగయిన కార్యక్రమాలను కొనసాగించవచ్చు.

రష్యా నుండి ఈ కొంగలు ఆఫ్గనిస్తాన్, పాకిస్తాన్‌ల ద్వారా భారత్‌కి వస్తున్నాయి. అయితే ఉపగ్రహం ఈ మార్గాన్ని గుర్తించవలసి ఉంది.

ఉయ్యాల మండలంలో దేశంవిజయం

కర్నూలు, ఫిబ్రవరి 8:

కర్నూలుజిల్లా ఉయ్యాలవాడమండల పజాపరిషత్ ఉపఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థిజి శ్రీమతి గోపరెడ్డి సుభద్రమ్మ 1559 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. ఈమె ఇటీవల హత్యకావింపబడిన మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు తెలుగుదేశం నాయకుడు శ్రీ శ్రీనివాసరెడ్డి సతీమణి. ఈ స్థానానికి సోమవారం ఎన్నికలు జరగగా మంగళవారం ఓట్లు లెక్కింపు చేశారు. కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ వంగవీటి రంగా హత్యా అనంతరం జరిగిన మొదటి ఉపఎన్నిక ఇదే.

ఈ నియోజక వర్గంలో మొత్తం 20, 122 ఓట్లు ఉన్నాయి. అందులో 65 శాతం ఓట్లు పోలయ్యాయి. తెలుగుదేశం అభ్యర్థి శ్రీమతి సుభద్రమ్మకు 6,657 ఓట్లు పోలవగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బుంగారామకృష్ణారెడ్డికి 5.103 ఓట్లు వచ్చాయి.

తెలుగుదేశంపార్టీ అభ్యర్థి తరపున మంత్రులు శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, శ్రీ టి.వి.మోహన్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యుడు శ్రీమద్దూడాసుబ్బారెడ్డి ఉయ్యాలవాడలో మకాం చేసి తీవ్ర ప్రచారం చేశారు. వీరు కాక కోయిలకుంట్ల తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ కర్రాసుబ్బారెడ్డి, జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ వీరశేఖరరెడ్డి ప్రచారం చేశారు.

కాంగ్రెసుఅభ్యర్థి తరపున అళ్ళగడ్డ శాసనసభ్యుడు శ్రీ జి. ప్రతాపరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బొల్లా వెంకటరెడ్డి, మాజీమంత్రి శ్రీ ఏ.శేషసేనారెడ్డి తదితరులు ప్రచారం చేశారు

హెర్ష్‌మన్ ఓటు నాకే పడింది

న్యూయార్క్, ఫిబ్రవరి 8:

భారతదేశానికి చెందిన అనేకమంది ప్రతిపక్షనాయకులు కేసుల విషయమై దర్యాప్తు చేసినట్లు అమెరికాకు చెందిన పైర్ పేటు పరిశోధకుడు శ్రీమైకేల్ హెర్ష్‌మన్ చెప్పారని జనతాపార్టీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి సోమవారం చెప్పాడు. అయితే తనను ఈ పనికి ఎవరు వినియోగించారో తెలపడానికి ఆయన నిరాకరించినట్లు శ్రీ స్వామి వెల్లడించాడు.

శ్రీ హెర్ష్‌మన్‌తో గంటసేపు చర్చలు జరిపిన అనంతరం తనను ఈ పనికి అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నియోగించలేదని శ్రీ హెర్ష్‌మన్ చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీ స్వామి చెప్పిన దానిపై విచారించడానికి శ్రీ హెర్ష్‌మన్ అందుబాటులో లేడు. వాషింగ్‌టన్ కేంద్రంగా పనిచేస్తున్న ఫెయిర్‌ఫాక్స్ కంపెనీని 16 మంది పైగా ప్రతిపక్ష నాయకులు కేసులు విచారించడం కోసం వినియోగించినట్లు శ్రీ స్వామి ఇంతకు ముందు ఆరోపించాడు. ఈయన చెప్పిన ప్రతిపక్ష నాయకులలో శ్రీ హెగ్డే, శ్రీ దేవగౌడ, శ్రీ బిజూపట్నాయక్ తదితరులు పేర్లు ఉన్నాయి.

ఈ విచారణలు జరిగినట్లు తాను దాచిస్తున్నానని శ్రీ స్వామి చెప్పాడు. వివిధ వ్యక్తులతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా ఫెయిర్‌ఫాక్స్ విచారణలో పాల్గొన్నారని అంటూ అందువల్లనే అసలు విషయం మడుగున పడి ఇంత గందరగోళం ఏర్పడిందని శ్రీ స్వామి అభిప్రాయపడ్డాడు. 16 మంది ప్రతిపక్ష నాయకుల కేసులను పరిశోధించినట్లు అంగీకరించడమే కాక ఆ సంఖ్య ఇంకా అధికంగా ఉందని శ్రీ హెర్ష్‌మన్ చెప్పినట్లు శ్రీ స్వామి పేర్కొన్నాడు.

శ్రీ హెర్ష్‌మన్‌ను తిరిగి కలుస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పాడు. శ్రీ హెర్ష్‌మన్ మరిన్ని వివరాలు అందచేస్తానని చెప్పినట్లు ఆయన తెలిపాడు. తనను శ్రీ హెర్ష్‌మన్‌తో కలుసుకోకుండా చేయడానికి భారత్ నుండి అనేక మంది ప్రయత్నించారని శ్రీ స్వామి ఆరోపించాడు. అయితే వారి పేర్లు చెప్పడానికి ఆయన నిరాకరించాడు. ప్రతిపక్ష నాయకులు గుట్టు తెలుసుకొనేటందుకే ఫెయిర్‌ఫాక్స్ సంస్థను వినియోగించారని శ్రీ స్వామి ఆరోపించాడు.

ఆఫ్గన్‌అధికారపార్టీ సభ్యులకుతుపాకులు

కాబూల్, ఫిబ్రవరి8

ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం పాలకపక్షమైన పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన 30వేల మంది సభ్యులకు తుపాకులు అంద చేసినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకడు చెప్పాడు.

ఆఫ్గనిస్తాన్ నుండి సోవియెట్ బ్రిగేడ్‌ల ఉప సంహరణ పూర్తి కావస్తుండడంతో వివిధ పట్టణాల్లోను, గ్రామాల్లోనూ ఉన్న పార్టీ సభ్యులకు కూడా ఆయుధాలు అంద చేశారు.

సోవియట్ దళాల ఉప సంహరణ జరగడంతో ప్రస్తుతం దేశాన్ని ముస్లిం తిరుగుబాటు దళాల నుండి రక్షించవలసిన బాధ్యత గిరిజన, సైనిక కమాండర్లపైన ఉందని ఆఫ్ఘన్ అధ్యక్షుడు (శ్రీ నజీబుల్లా కాబూల్ రేడియోద్వారా చేసిన ఒక ప్రసంగంలో పేర్కొన్నాడు.

గత 24 గంటల కాలంలో 150 మందికిపైగా ముస్లిం తిరుగుబాటుదారులు హతమయ్యారని కాబూల్ రేడియో పేర్కొంది. తూర్పు ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతంలో ఎక్కువ మంది మరణించినట్లు వెల్లడించింది.

ఇదిలా ఉండగా పొడుగున ఉన్న పాకిస్తాన్ నుండి ఐక్యరాజ్యసమితి ద్వారా అందవలసిన నిత్యావసర వస్తువుల రవాణా ఆగిపోవడంతో ప్రజలు నానాఇబ్బందులకు గురవుతున్నారు. దేశంలోని మార్క్సిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నంలో భాగంగా ముస్లిం తిరుగుబాటుదారులు రాజధాని నగరాన్ని దిగ్బంధనం చేయడంలో అహోరాత్రదాత్రాల సరఫరా పూర్తిగా ఆగిపోయింది. మురికివాడలవంటి ప్రదేశాలలో నివసించే సుమారు 3 లక్షల 50వేలమంది వీటి కోసం ఇబ్బందిపడుతున్నారని అంచనా.

ఛాచర్ హర్షం

స్వదేశం కోసం నిరంతరం పోరులో మునిగి ఉన్న ముస్లిం తిరుగుబాటుదారులకు ఆఫ్ఘనిస్తాన్ నుండి రష్యన్ దళాల ఉపసంహరణ ఒక మంచిదైన విజయమని బ్రిటిష్ ప్రధాని మార్గరెట్ థాచర్ పేర్కొన్నారు

ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చిన అనేక మంది శరణార్థులకు ఆశ్రయమిచ్చిన పాకిస్తాన్‌కు కూడా ఇది ఒక విజయమని ఆమె అన్నారు. రష్యన్ దళాల ఉపసంహరణ తమకెంతో ఆనందదాయకమని ఆమె చెప్పారు.

రష్యా అందగత్తెలకు ఆహ్వానం

మెక్సికోసిటి, ఫిబ్రవరి 8:

రష్యాదేశంలో మహిళలు నాజూగ్గా, అందంగా ఉండరని, ఫ్యాక్టరీలో పనిచేసినచేసి కోమలత్వం పోగొట్టుకొన్నారని ప్రపంచంలో చాలామంది అభిప్రాయం.

ఇదంతా వట్టి ప్రచ్ఛన్న విశ్వసుందరి పోటీలో ఇక నుంచి రష్యా అందకత్తెలు పాల్గొంటూరని యితరవనితలకంటే వారు ఎంతో వయ్యారంగా, హావభావవిలాసాలతో న్యాయనిర్ణేతలను బోలు అనిపిస్తారని విశ్వసుందరి పోటీ ప్రెసిడెంట్ మైకేల్ కర్క్స్ కితాబ్ ఇచ్చారు.

ఇదివరకే యూరప్, అమెరికాదేశాల్లో సౌందర్యపు పోటీలలో వారు విజయవంతంగా పాల్గొన్నారని ఆయన చెప్పారు.

88లో విశ్వసుందరిగా ఎంపికలు, మకుటంధార్చిన పోర్టోరికోనాయకత్వంలో ఒక బృందం త్వరలో మాస్కో వెళ్ళి రష్యా సౌందర్యవంతులను ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపాడు.

89 విశ్వసుందరి పోటీ మెక్సికో కోరిదియన్ తీరంలోని అందాలనగరం కాన్‌కన్‌లో జరుగుతుంది.

ఈ ప్రదర్శనను 100 దేశాల్లో టి.వి. ద్వారా కోట్లాది ప్రజలు చూస్తారు.

పెంచిన చెరకు ధర చెల్లించడంలేదు

బోరన్, ఫిబ్రవరి 8:

టన్ను చెరకుకు 8.5 శాతం రికవరీపై రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 15 రూపాయలు స్థానిక నిజాంషుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించడం లేదని జిల్లా చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ నరేంద్రరెడ్డి ఆరోపించాడు. ఈ విషయమై యాజమాన్యాన్ని సంప్రదించగా పెంచిన ధర చెల్లించమని తమకు ఉత్తర్వులు అందలేదని అంటున్నారని ఆయన చెప్పాడు. ప్రభుత్వం వెంటనే పెంచిన రేటుతో కలిపి టన్నుచెరకుకు 8.5శాతం రికవరీపై 240 రూపాయలు చెల్లించే ఏర్పాట్లు చేయాలని శ్రీ రెడ్డి కోరాడు.

1989 సంవత్సరం క్రషింగ్ సీజన్ కోసం 400 రూపాయలు ఎరవులు జనవరి 30 నుంచి ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని రైతులు వెంటనే ఈసదుపాయం సద్వినియోగం చేసుకోవాలని శ్రీ నరేంద్రరెడ్డికోరాడు. (కం)

మా జీతాలు పెంచొద్దు బాబోయ్

వాషింగ్‌టన్, ఫిబ్రవరి8

అమెరికన్ పార్లమెంట్(కాంగ్రెస్) సభ్యులు వర పార్లమెంటు సభ్యుల వేతనం పెంచ డానికింద... అమెరికా ప్రజలు సమ్మతించరని వారు భావిస్తున్నారు.

బుష్ ప్రభుత్వం ప్రస్తుత మున్న 89,500డాలర్లు కాకుండా, ఇంకా 5,500డాలర్ల జీతం పెంచాడు.

దీనికి 380సభ్యులు వ్యతిరేకంగా ఓటు చేయగా 48సభ్యులు మాత్రం దీనికు అనుకూలంగా ఓటు చేశారు.

ఫెడరల్ న్యాయ వాదులకు, న్యాయాధికారులకు కూడా పెంచదలచుకున్న జీతాలను అమెరికన్ సెనేట్ వ్యతిరేకించింది.

కాంగ్రెస్ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రెసిడెంట్ శ్రీ బుష్‌కట్టుబడి వుంటారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ శ్రీ మార్లిన్ ఫిట్జ్‌వాటర్ చెప్పారు.

ఫెడరల్ కమీషన్ సిఫారసు చేసిన జీతాలను పెంచటానికి మునుపు మాజీ అధ్యక్షుడు శ్రీ రీగన్, శ్రీ బుష్ అంగీకరించారు. ఒక వేళ కాంగ్రెస్ సభ్యులు దిల్లుకు వ్యతిరేకంగా ఓటు చెయ్యని పక్షంలో సోమవారం అర్ధరాత్రికల్లా బిల్లు చట్టమయ్యేది.

పెంచిన జీతాలను బట్టి సంవత్సరానికి సెనేట్ సభ్యుడు ప్రతిఫలం సరళకు 24 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుంది.

మెటల్ రోడ్డు వేయండి

ఆళ్ళగడ్డ, ఫిబ్రవరి 8:

గోస్పాడు మండల కేంద్రం నుండి శ్రీనివాసపురం మీదుగా యీరూడు గ్రామానికి మెటల్ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు. (కం)

ఓటర్లుగా నమోదు చేసుకోండి

మెట్‌పల్లి, ఫిబ్రవరి 8:

18 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల వయస్సుగల యువతీ యువకులు ఓటర్లు జాబితా 1989 స్పెషల్ రివిజన్ సందర్భంగా ఫిబ్రవరి 1వ తేదీ నుండి 25వ తేదీ వరకు మెట్‌పల్లిలో ఇంటింటికి ఎన్యుమరేషన్ నిర్వహించి వస్తారని, ఓటర్ల లిస్టులో నమోదు చేసుకోవాలని మెట్‌పల్లి మండల రెవెన్యూ అధికారి శ్రీ కంగారాచార్య తెలిపాడు.

గురువారం 9-2-89

7.00 ఉదయం ప్రసారాలు
9.00 మెయ్యూల్ - ప్రాథమిక విద్య, పొదుపు
12.45, 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
1.45 మధ్యాహ్నం ప్రసారాలు
సా. 6.00 వికాసవర్షిని
6.30 కుటుంబ సంక్షేమం
6.45 వ్యవసాయదారుల కార్యక్రమం
7.00 అంజు మన్-ఉర్దూ కార్యక్రమాలు
7.30 వార్తలు
7.45 ఉద్యోగ వార్తలు
7.55 చిత్రహారి

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 మీర్జాగాలిబ్-సీరియల్
9.30 అంగ్లంలో వార్తలు
9.50 భోరిదామన్-సీరియల్
10.20 క్విస్ట్ - సైన్స్ క్విజ్
10.50 కవి సమ్మేళనం

సభలు-సమావేశాలు

ఆంధ్ర సారస్వత పరిషత్
సా. 5.30 శ్రీ నీలా జంగయ్య స్వర్ణోత్సవ సన్మాన సభ. అధ్యక్షులు డా. వి.వి.ఎల్. నరసింహారావు.

త్యాగరాయ గానసభ
సా.630క్రిడేటివ్ సర్కిల్ ఆధ్వర్యంలోసమారిపోలవరపు సవత్సరాంధ్ర నాట్యం. ముఖ్యఅతిథి. హైదరాబాద్ యూనివర్సిటీ వి.సి. ప్రొ. భద్రిరాజు కృష్ణమూర్తి

బంగారం, వెండి ధరలు

మద్రాసు మార్కెట్

రద్దీవెండి కె. జి.	రు. 6880
స్థానికధర	రు. 6810
చిల్లరధర	రు.69.60
బంగారం మేలిమి 10 గ్రాములు	రు. 3390
అభరణాల బంగారం	రు. 3200

హైదరాబాద్ మార్కెట్

బంగారం 10గ్రా. కొనుగోలు ధర	రూ. 3180
.. అమ్మకం ధర	రూ. 3220
వెండి కె. జి. కొనుగోలు ధర	రూ. 6700
.. అమ్మకం ధర	రూ. 6800
చిల్లర ధర	రూ. 6900

బొంబాయి మార్కెట్

కే. జి వెండి999రకం	రు. 6756
916 రకం	రు. 6756
బంగారం స్టాండర్డ్	రు. 3290
22 కేరట్‌లు	రు. 3016

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఆళ్ళగడ్డ, ఫిబ్రవరి 8:

ఏరువెళ్ళ మండలంలోని గోవిందపల్లె గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో బొగ్గుపుల్లమ్మ (53)అనే మహిళ మరణించినట్లు ఆళ్ళగడ్డ డి. ఎస్.పి శ్రీ మల్లారెడ్డి తెలిపాడు. నల్లగట్లు గ్రామానికి చెందిన పుల్లమ్మ నూనె వ్యాపారానికి గోవిందపల్లెకు వెళ్ళి రోడ్డుపై బస్సుకోసం ఎదురు చూస్తుండగా లారీ ఢీ కొనడంతో ఆమె అక్కడికక్కడే మరణించిందని కేసు రిజిష్టర్ చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని లారీడ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఆయన వివరించాడు (కం)

ఆఫ్ఘన్ నేతలతో షవర్డ్‌నాడ్జె

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:

ఆఫ్ఘనిస్తాన్ సమస్య గురించి పాకిస్తాన్ నాయకులతో చర్చలు జరిపేందుకు సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ షెవర్డ్‌నాడ్జె ఇక్కడ సన్నాహాలు ప్రారంభించాడు. సోవియట్ సేనల ఉపసంహరణ తరువాత ఆఫ్ఘనిస్తాన్‌లో శాంతిని పునరుద్ధరించే మార్గాలు పాకిస్తాన్ నాయకులతో చర్చించాలని తమ ప్రభుత్వం నిశ్చయించినట్లు శ్రీషవర్డ్‌నాడ్జె ఆదివారం వలేక్టర్లతో చెప్పాడు.

సోవియట్ రష్యా పాకిస్తాన్‌ల మధ్య అనేక సమస్యలు ఉన్నాయని కాబు పాకిస్తాన్ నాయకులతో ముమ్మరంగా చర్చలు జరుపుతామని ఆయన పేర్కొన్నాడు. రష్యా సైన్యాలు ఉపసంహరణ తరువాత రక్తపాతం జరగకుండా నివారించేందుకు త్వరగా ఒక రాజకీయ పరిష్కారం కుదుర్చుకోవడానికి రష్యా విదేశాంగమంత్రి ప్రయత్నిస్తున్నారని పరిశీలకులు భావిస్తున్నారు. నిష్పక్ష ప్రాతిపదికపైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయం కూడా ఈ చర్చల్లో ప్రస్తావనకు వస్తుంది.

విస్తృత ప్రాతిపదికపైన ప్రభుత్వం ఏర్పాటు ప్రతిపాదన గురించి పాకిస్తాన్‌లోనూ, ఇరాన్‌లోనూ ఉన్న ఆఫ్ఘన్ తిరుగుబాటుదారులతో ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి.

ఆఫ్ఘనిస్తాన్ నుండి సోవియట్ సైన్యాలు ఉపసంహరణ నిర్ణీత గడువు కంటె ఒక వారం ముందుగానే పూర్తవుతుందని భావిస్తున్నాడు. నాలుగురోజుల తరువాత సోవియట్ సైనికులు ఎవరు కూడా ఆఫ్ఘనిస్తాన్‌లో ఉండరారని సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి శ్రీయూలీవరంసోల్ చెప్పినట్లుఇహరాన్ రేడియో పేర్కొంది.

సోవియట్ సేనల ఉపసంహరణ తరువాత సుమారు 30 లక్షల మంది ఆఫ్ఘనిస్తాన్ తిరుగుబాటుదారులను తిరిగి స్వదేశం పంపివేసేందుకు సౌదీ అరేబియా, పాకిస్తాన్ సిద్ధంగా ఉన్నట్లు పాకిస్తాన్ రక్షణ శాఖామంత్రి తెలియచేశారు. ప్రవాసంలో ఇరాన్ అధికారులతోనూ, ఇరాన్‌లో ఉన్న ఆఫ్ఘన్ తిరుగు బాటు దారులతోనూ చర్చలు జరుపుతున్నారు.

పరాగ్వే ఎన్నికలు మే 1 నట!

అసన్షన్, (పెరాగ్వే). ఫిబ్రవరి 8:

గతవారం పరాగ్వేలో సైనిక తిరుగుబాటు జరిపి అధికారం కైవసం చేసుకొన్న జనరల్ ఆండ్రెస్‌రోడ్రిగుజ్ మే 1న సాధారణ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ ప్రభుత్వం కాంగ్రెస్‌ను రద్దుచేసినట్లు ఆయన చెప్పారు.

పెరూ గ్వే కమ్యూనిస్టుపార్టీ సభ్యులను ఎన్నికలలో పాల్గొనవీయమని ఆయన స్పష్టంచేశారు. కమ్యూనిస్టుపార్టీని ఒక ప్రజాస్వామ్య బద్ధమైనదిగా తమ రాజ్యాంగం అంగీకరించదని ఈ సందర్భంగాశ్రీరోడ్రిగుజ్ చెప్పారు.

గతవారం సైనిక తిరుగుబాటు కారణంగా జరిగిన ఘర్షణలలో 50మంది మరణించినట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు. అయితే ఇంతకుముందు 3వందలమంది మరణించినట్లు అనధికారవర్గాలు పేర్కొన్నాయి.

మే ఒకటిన వోటింగ్ పూర్తయిన వెంటనే పెరూ నూతనాధ్యక్షుడు పదవీ స్వీకారం చేస్తారని శ్రీరోడ్రిగుజ్ ప్రకటించాడు. అయితే కొంత మంది ప్రతిపక్ష నాయకులు ఎన్నికలు నిర్వహించడానికి సమయం చాలదని అభిప్రాయపడ్డారు.

అర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు

హైదరాబాద్, ఫిబ్రవరి 8;

ఆంధ్రప్రదేశ్ అర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంస్థ కార్యదర్శి శ్రీ పాలవరపు లక్ష్మీనర్సయ్య తెలిపాడు.

ఓటింగ్ బిల్లు: కేరళ అసెంబ్లీ ధృవీకరణ

త్రివేంద్రం, ఫిబ్రవరి 8:

ఓటింగ్ వయస్సును 21 సంవత్సరాల నుండి 18సంవత్సరాలకు తగ్గిస్తూ పార్లమెంట్ ఆమోదించిన 62వ రాజ్యాంగ సవరణబిల్లును కేరళ శాసన సభ బుధవారం ఏకగ్రీవంగా ధృవీకరించింది.

368వ రాజ్యాంగ అధికరణం క్రింద ఈ బిల్లును ధృవీకరిస్తూ కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎ.కె. నాయనార్ ప్రవేశపెట్టిన చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ఈ బిల్లును మొదట ఆమోదించిన మొదట కేరళ శాసనసభకే దక్కించుకున్న స్పీకర్ శ్రీ వర్కాల రాధాకృష్ణన్ అన్నాడు. రాజ్యాంగాన్నవుసరించి ఈ రాజ్యాంగ సవరణ బిల్లును దేశంలోని సగం శాసనసభలు ధృవీకరించవలసి వుంది.

నగరంలో ఎన్టీఆర్ అభిమానుల సదస్సు

హైదరాబాదు, ఫిబ్రవరి 8

అఖిలభారత యన్.టి.ఆర్, అభిమానుల సదస్సు ఈనెల 19వ తేదీన జరుగనున్నట్లు అఖిలభారత యన్.టి.ఆర్ అభిమానుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుదేశం శాసనసభ్యులు శ్రీపతి రాజేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావు ప్రసంగిస్తారని ఆయన ఆప్రకటనలో తెలిపాడు. రాష్ట్రంలో వున్న ఎన్టీఆర్ అభిమానులంతా సదస్సుకు హాజరు కావాలని ఆయన కోరారు.

ఓటర్ల జాబితా తయారీ

ఆదోని, ఫిబ్రవరి 8

18 సంవత్సరాలు గడవారికి ఓటు హక్కు రావడంతో, 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరాలున్న వారందరిని ఓటర్లుగా నమోదు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అందుకు ఆదోని డివిజన్‌లోని ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, ఎత్తికొండ నియోజక వర్గాలలో పని ప్రారంభిస్తున్నట్లు ఆదోని ఆర్డీవో శ్రీ సుబ్బారెడ్డి తెలిపాడు. (కం)

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

సంచి జుబ్బందం — దేవి 70, రాజేశ్వర్, మీరా, సురేష్, సిద్ధమహల్, రామచంద్ర, శ్రీనివాస (ఉప్పల్), రాజధాని, సుష్మ.
క్రిష్ణగారి అబ్బాయి — సుభాష్, అంజలి, అప్సర, రామకేంద్ర, గోకుల్, షా థియేటర్, శ్రీనివాస (రామచంద్రాపురం)
చిలిపిదొంగ — బాలకృష్ణ, గీత (రామచంద్రాపురం)
పిన్ని — దీపక్, ద్వారకామాయి, సత్యం, శ్రీదేవి
ముత్యమంతముద్దు — సంధ్య 35, నటరంగ్, కోణార్క, మీరాడిల్స్, కోణార్క, జ్యోతి (రామచంద్రాపురం)
సింధూరపువ్వు — తారకరామ.
ప్రచండజనం — సుదర్శన్ 70,
ధర్మయుద్ధం — వెంకటేశ, అమరావతి, మేనక, వెంకటాద్రి కృష్ణధిక్రమందిర్
బంధువులొస్తున్నారు జాగ్రత్త — సప్తగిరి,
విజయ్ — సుదర్శన్ 35,
రాజకీయ చదరంగం — ఓడియన్,
అత్తకుయముడుఅమ్మాయికి మొగుడు — సంధ్య70, మనోహర్,
ప్రేమ — శాంతి,
ఇల్లు ఇల్లాలుపిల్లలు — పల్లవిడీలక్స్ శ్రీరమణ
దొంగకోళ్ళు — శ్రీనివాస
థైదీనంబర్ 786 — శాంతి, ఆరాధన
అత్తమెచ్చినఅల్లుడు — తాధిక
ముగ్గురుకొడుకులు — యశోధర.

హిందీ

మై తేరా దుష్మన్ - రాయల్, అనంద్, లత, సూరజ్, రాజాడీలక్స్, మమ,
ఓన్ పార్ బాద్ — పరమేశ్వరి మంజు, మిలన్, కాదు, విమల్, తిరుమల, రామా
మై ఇంత కాదు లూంగా—పద్మావతి,
కయామత్ సే కయామత్ తక్ — యాదగిరి
యేరాత్ పిర్‌నఆయేగి — జమ్మూ
దిల్‌వాలా — పాలెస్
ఇల్ ఇజ్జు — అజంతా
గాడ్‌ఫాదర్ — సంతోష్, ప్రకాశ్, సంగీతాఫిక్చర్ పాలెస్ (రామచంద్రాపురం)
కసమ్ సుహాగ్‌కి — మహేశ్వరి, అలక్కా
సలాం బాంబే — సప్న
ఘరానా — రామకృష్ణ35
టార్జాన్ — దిల్‌షాద్,
వర్షి - రామకృష్ణ 70

తెజాబ్ - వెంకటరమణ
బద్‌లేకి ఆగ్ — సగీనా
గంగా జమునా సరస్వతి — సర్వ

ఇంగ్లీషు

టెవెర్లీ హిల్స్ కాప్ — సంగీత్ 70

టి.టి.సి సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8: గతంలో జరిగిన టి.టి.సి పరీక్షల్లో తప్పిన కాని వారికి 1989లో సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయి. అలాగే వారు పెట్టిన పరీక్ష మార్కుల మెమోను తప్పక దరఖాస్తు పారాలతో పంపవలసి ఉంటుంది. ఈనెల 25లోగా ఫైన్ లేకుండా మార్చి 4వరకు రు5 ఫైన్‌తోను రు10 కట్టి దరఖాస్తులు వారి వారి ప్రిన్సిపాలకు పంపాలి.

STAFF SELECTION COMMISSION

SHORT NOTICE

DISTRICT SAVINGS OFFICERS EXAMINATION, 1989.

No 2/56/88-P&P. Staff Selection Commission will hold on **Sunday, the 28th May, 1989,** an open competitive examination for recruitment to the post of District Savings Officers in the Offices of the National Savings Commissioner all over the country.

Pay Scale Rs 1400-2600.

Vacancies 71 [UR-44, SC-10, ST-10 and EXS-7].

Age Limit 22 to 27 years as on 1.1.89 i.e. he/she must have been born not earlier than 2 1 62 and not later than 1.1.67. Upper age limit is relaxable for certain specified categories of persons as per Govt. orders in force.

Fee Rs 28/- only. No fee for SC, ST, and EXS. Fee can be paid in the shape of IPO /BD and Recruitment Fee Stamps.

Educational Qualifications : Essential : Degree of a recognised University

Desirable Two years' experience in public relations work, public speaking and salesmanship.

Note Candidates must have acquired the above educational qualifications as on 1 1 89 Candidates who have yet to appear at the examination or whose result has been withheld or not declared on or before 1.1.89 are *NOT* eligible for this examination.

Centres for Examination : The examination will be held at about 39 centres all over the contry as indicated in the detailed Notice being published in the Employment News/Rozgar Samachar dated 11.2.89.

Scheme of Examination : The examination shall consist of two parts : (i) Written Exam & (ii) Personality Test.

Part - I Written Examination will consist of tests as under:—

Subjects	Questions	Marks	Time/Marks
1 General Intelligence	80	160	Composite
2 General English	40	80	Test
3 Arithmetical Ability	40	80	2 Hours
4 General Awareness	40	80	400 Marks

Note The questions in all the four tests will be of 'Objective Multiple-choice-Type Candidates will have to qualify in each of the four tests separately The Commission will have full discretion to fix the minimum qualifying marks in each of four tests. Only those candidates who qualify in all the four tests would be eligible to be considered for being called for the personality test.

Part - II Personality Test : This will carry a maximum of 100 marks.

Submission of Applications : Applications must be submitted in the prescribed form only. The form has been printed alongwith the Notice for the Examination being published in the Employment News/Rozgar Samachar dated 11.2.89. Before submitting their applications, candidates must read carefully the detailed Notice for this Examination being published in the Employment News/Rozgar Samachar dated 11.2.89 and satisfy themselves that they fulfil all the conditions of eligibility prescribed for the examination.

Closing Date : The last date for receipt of applications in the Commission's Office is **13.3.89** (27.3.89 in the case of candidates residing in Assam, Meghalaya, Arunachal Pradesh, Mizoram, Manipur, Nagaland, Tripura, Sikkim, Ladakh Division of Jammu & Kashmir State, Lahaul and Spiti District and Pa[illegible] Division of Chamba District of Himachal [illegible] abroad)

davp 88/731

విత్తూరు జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో జిల్లా గణాంక వివరాలను తెలిపే "కర దీపిక" ను విడుదలచేసి మొదటి కాపీని జిల్లా కలెక్టర్ శ్రీ సి. విశ్వనాథ్‌కు అందజేస్తున్న అటవీశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, చిత్రంలో జిల్లా ప్రణాళికబోర్డు అధ్యక్షుడు శ్రీ జె.సి. శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. బాటలోనే డి.ఎం.కె.

మద్రాసు, ఫిబ్రవరి 8: ప్రస్తుతం తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో ద్రవిడ మున్నేత్ర కజగం అఖండ విజయం సాధించినప్పటికీ భవిష్యత్తులో అపార్టీ పరిస్థితి అగమ్య గోచరమేనని పరిశీలకులు అంటున్నారు. ఈ పార్టీకి కూడా ప్రస్తుతం అన్నాడి ఎమ్‌కెకు పట్టిన గతేపడుతుందని భావిస్తున్నారు.

శ్రీ కరుణానిధి లేకపోతే డిఎంకెకు భవిష్యత్తు లేదని అభిప్రాయపడుతున్నారు. శ్రీ ఎమ్.జి.ఆర్ ఆకర్షణ అన్నాడిఎమ్‌కెకు ఏవిధంగా ఓట్లు సంపాదించిందో అదే విధంగా శ్రీ కరుణానిధి వల్ల డిఎమ్‌కెకు ఓట్లు లభించాయి. అంతే తప్ప ఈరెండు పార్టీల సిద్ధాంతాలలో తేడాలులేవు.

అంతకుపూర్వం డిఎమ్‌కెకు కొన్ని సిద్ధాంతాలు వల్లించినప్పటికి ఇపుడు వాటికి కాలం చెల్లింది. ప్రత్యేక ద్రవిడనాడు కావాలని ఒకప్పుడు ప్రతిపాదించినప్పటికి పార్టీ సంస్థాపకుడు శ్రీ అన్నాదురై ఉండగానే ఆ ప్రతిపాదనకు డి.ఎమ్.కె తిలోదకాలిచ్చింది. ప్రాంతీయ వ్యతిరేక వాదాన్ని కూడా కొంతవరకు ప్రక్కకు నెట్టింది.

హిందీ భాషను బలవంతంగా తమ మీద దుద్దుతున్నారంటూ చేస్తున్న ఆరోపణ విషయంలో ప్రస్తుతం డి ఎమ్.కె పూర్తిగా వెనుకబడింది. తమిళనాడులోని ప్రతి పార్టీ కూడా ఈవాదంపై గొంతుచించుకొంటోంది. వాటన్నిటినీ పరిశీలిస్తే డి.ఎమ్.కెకు సిద్ధాంతాల కారణంగా ఓట్లు రాలే పన్నది స్పష్టం అవుతుందని పరిశీలకులు పేర్కొన్నారు.

కార్యకర్తల బలంగలిగిన పార్టీ అయినప్పటికీ పార్టీని సమైక్యంగా ఉంచడంలో వివిధ వ్యక్తులు ప్రముఖ పాత్ర వహించారు. శ్రీ అన్నాదురై పార్టీ వ్యక్తిత్వంతో తనకున్న అనుబంధం కారణంగా పార్టీని సమీకృతంగా ఉంచగలిగారు. శ్రీ అన్నాదురై మరణించిన తదుపరి సుమారు రెండు దశాబ్దాలపాటు శ్రీ కరుణానిధి అసమైక్యతను నిలవెట్టారు.

శ్రీ కరుణానిధికి పార్టీ కార్యకర్తలపై పట్టులేనట్లయితే 13సంవత్సరాలపాటు అధికారానికి దూరంగాఉన్న సమయంలో పార్టీ అనాథ ప్రేతంగా తయారయ్యేది. ప్రస్తుతం కొంత అనారోగ్యముతో ఉన్నప్పటికీ పార్టీని విజయపథంలో నడిపిన శ్రీ కరుణానిధి అనంతరం పార్టీని సమైక్యంగా ఉంచడానికి ఎవరూ కనబడడంలేదు.

పార్టీలో రెండవస్థానంలోఉన్న శ్రీఅంబళగన్, శ్రీ మనోహరన్‌లకు, యువజన విభాగం అధ్యక్షుడైన శ్రీఎమ్.కె.స్టాలిన్‌లకు మధ్య అధికారం కోసం ఘర్షణ జరిగే అవకాశం ఉంది. శ్రీస్టాలిన్ పార్టీఅధ్యక్షుడైన శ్రీకరుణానిధి కుమారుడు కావడం ఈసందర్భంగా గమనించదగ్గది.

శ్రీస్టాలిన్‌కు పార్టీలో క్రొత్తగా ఎన్నికైన అనేకమంది కాపు పక్షుల మద్దతు ఉండటం చేత కూడా ఆయన బలం మరింత ఎక్కువైంది మొన్న కాపు సభ ఎన్నికల్లో శ్రీ స్టాలిన్ ఈ కారణం చేతనే పోటీ చేశారని భావిస్తున్నారు.

శ్రీ స్టాలిన్ పార్టీకి అధ్యక్షుడైతే పార్టీలోని వృద్ధులందరూ కలసి వేరే కుంపటి పెట్టే అవకాశం ఉంది. ఆ పరిస్థితిలో ప్రస్తుతం రెండవ స్థానంలో ఉన్న జయలలిత వర్గం లేదా కాంగ్రెస్ అతి సులువుగా గద్దెను కైవసం చేసుకోవడం మరింతసులభం అవుతుంది

ఆర్.ఆర్. లాబ్స్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

హైదరాబాద్, ఫిబ్రవరి 8: అబిడ్స్ క్రాస్‌రోడ్స్ నుంచి నారాయణం వైపుకు వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన, ఆర్. ఆర్. లాబ్స్ ప్రహరీగోడ మూలనున్న పెద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కి చుట్టూ కంచెవంటిది ఏదీ లేదని, దాని నుండి పెద్దలకూ, పిల్లలకూ రక్షణ లేకుండాపోయిందని స్థానికులు తెలియచేశారు.

రోజుకు నాలుగుసార్లు ఈ దారి వెంటనే విద్యుత్‌కాంతి నిస్తుంది అది కాలులు తిరుగుచున్నా దానిని పట్టించుకోవటం లేదనీ వాపోయారు.

ఒక మూలగానున్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ కేబుల్ భూమిమీదకు చేరుతూ ఉన్నాయని, చెప్తూచెదారంతో గజిబిజిగా ఉన్నా వాటి పట్టించుకోవటం లేదని స్థానికులు చెప్పారు.

దీని ప్రక్కగా రోజూ వందలాది మంది విద్యార్థులు, పసిపిల్లలు తిరుగుతూ, తెలియక ముట్టుకుంటే ప్రాణాలు కోల్పోవటం సంభవమని ప్రజలు ఆవేదన చెందారు.

దగ్గరలోనున్న మెకానికల్ కార్మికులు, షాపువాళ్ళు ఈ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరే మూత్ర విసర్జనకి వెళ్తారనీ, దాని చుట్టూ కనీసం ఫెన్సింగ్ కూడా లేదని వారు ఆరోపించారు.

ఉన్నతాధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. (కం)

పండ్లతోటల పెంపకం

సూర్యాపేట, ఫిబ్రవరి 8: సూర్యాపేట తాలూకాలోని అత్మకూరు మండలంలోని మిడతన పెల్లి గ్రామంలో పండ్ల తోటల పెంపకం పథకం క్రింద 40 ఎకరాలలో పండ్ల తోటలు పెంచుటకు తుంగతుర్తి నియోజక వర్గపు శాసనసభ్యుడు శ్రీ అర్. దామోదర్‌రెడ్డి ఈనెల మొదటి వేదిన మొక్కను నాటి ప్రారంభించారు.

ఈ పథకం గ్రామీణాభివృద్ధి పథకం క్రింద భారతీయ స్టేటుబ్యాంకు వారి ఆర్థిక సహాయంతో నిర్వహించబడుతున్నది.

ఈ సందర్భంగా శ్రీ దామోదర్ రెడ్డి ప్రసంగిస్తూ రైతులకు ఈ పథకం లాభదాయకమైందని దీనివినియోగించుకోవలసిందని రైతులకు కోరారు. (కం)

పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 8: మూడు సబ్జెక్టుల్లో పాసయిన వారికి పై తరగతికి ప్రమోషన్ ఇచ్చే పద్ధతిని అకస్మాత్తుగా రద్దుచేసి,అన్నిసబ్జెక్టులలో పాస్ అయిన వారికే ప్రమోషన్ ఇవ్వడం వలన తమ జీవితంలో సగం పోతున్నామని, ఇది ఏకపక్ష నిర్ణయమని ఈ పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ, స్థానిక పాలిటెక్నిక్ విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట సుమారు గంటపాటు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించారు.

తరగతుల బహిష్కరణ

టి.సి., ఇ.టి.సి., స్కాలర్‌షిప్‌లు ఇవ్వడంలో సోషల్ వెల్ఫేర్ అధికారులు వీధ్ర జాప్యంచేసి ఆ నిధులను తిరిగి ఖజానాకు వెనక్కి పంపడం జరుగుతుందని, స్కాలర్‌షిప్‌లు రాక పేద విద్యార్థులు ఇబ్బందులు గురి అవుతున్నారని ఎత్తిచూపి ఇచ్చిన వినతిపత్రం స్థానిక కళాశాల. హైస్కూల్ విద్యార్థులు తరగతులుబహిష్కరించారు.

పిచ్చికుక్క కాటుకు కొత్త వ్యాక్సిన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 పిచ్చికుక్క కాటువలన వచ్చే అస్వస్థత(ర్యాబీస్) నివారణకు, భారతీయ శాస్త్రజ్ఞులు జెనెటిక్ ఇంజనీరింగ్ పద్ధతిలో ఒక కొత్త "వ్యాక్సిన్"ను అభివృద్ధి చేశారు.

వ్యాక్సినియా" అని పిలువబడే వైరస్"ను మార్పు చేయటంద్వారా సాధించే యీ వ్యాక్సిన్ వలన ఎలాంటి లక్షణాలు, "ర్యాబీస్" వ్యాధినుంచి రక్షించగలిగాయని, రోగ నిరోధశాస్త్ర భారతీయ సంస్థ -ఎన్ ఐ ఐ. శాస్త్రజ్ఞులు తెలియచేశారు.

ఇక్కడ జీవశాస్త్రాలనుంచి భారత్-ప్రెంచి చర్చా సదస్సులో ఎన్.ఐ.ఐ బృందం తమ కృషిని వివరిస్తూ యీ క్రొత్త వ్యాక్సిన్‌తో వ్యాధినిరోధక శక్తిని కల్గించబడిన ఎలుకలు, తీవ్రమైన ర్యాబీస్ వైరస్‌కు గురిఅయ్యేట్లు చేసినప్పుడు, మామూలుగానురక్షితంగా వ్యక్తం అయినవని, విశదపరిచారు. మంచి ప్రగతి సాధించామనీ యీ లేబరేటరీ పరీక్షలు ఇక మనకాలకు, కొలది మాసాలపాటు విస్తరించి చూడటం కాగలదనీ, ఎన్.ఐ.ఐ. డైరెక్టరు బృందం నాయకుడు డాక్టర్ జి. పి. తల్వార్ తెలిపారు.

బుల్లెట్ అస్త్రంలోని వైరస్ వలన సంభవించే ర్యాబీస్ నరాలలో ప్రవేశించి భారత్‌లో ఏటా దాదాపు 20 వేల మంది ప్రాణాలను బలిగొంటున్నది.

కుక్కకాటువలన సుమారు కోటిన్నర మంది దాకా రాబోకరమైన రాబీస్ నిరోధ ఇంజెక్షన్‌లు తీసుకోవలసివస్తున్నట్లు అంటువ్యాధులు జాతీయసంస్థ నివేదికలు అంచనా వేశాయి.

జైనెటిక్ ఇంజనీరింగ్ పద్ధతిలో అత్యధికంగా పరిణమించే ప్రయోజనం దానివలన ఆయేరక్కువ వ్యయం శేషికగా మందును ఎక్కించగలిగేసీలు వుండటం నోటిద్వారా కూడా యీ వ్యాక్సిన్ ప్రవేశపెట్టవచ్చును దీని వలనవచ్చేవ్యయం90శాతందాకావుంటుందని మోతాదు మార్పులద్వారా యీప్రమాణాన్ని పెంచవచ్చునుఅని ఎన్.ఐ.ఐ. సభ్యులు ఒకరు తెల్పారు.

ఈ క్రొత్త వ్యాక్సిన్‌ను "వ్యాక్సినియా రాబీస్ గ్లయికో ప్రోటీన్ వ్యాక్సిన్ వి.ఆర్.జి.పి అని వ్యవహరిస్తున్నారు. ఇది "వ్యాక్సినియా వైరస్"నే వ్యాక్సినేషన్‌గా వుపయోగించటం ద్వారా పనిచేస్తుంది.

మార్పుచేసిన వ్యాక్సినియా వైరస్ ప్రయోగపరీక్షకు తీసుకొనే జంతువులోకి చొప్పించినప్పుడు అన్యవుపయోగంగా వ్యక్తీకరణ అయినప్పుడు జంతువులు ర్యాబీస్‌వైరస్‌కు నిరోధశక్తిని చేకూర్చుకోగల్గుతాయి.

కనకాలపై లేబరేటరీ పరీక్షలు విజయవంతం అయితే వ్యాక్సిన్‌ను దేశంలో అలసాపాలా లేకుండా తిరిగే కుక్కలకు నిరోధశక్తిని కల్గించటానికి ఉపయోగించవచ్చునని డా॥ తల్వార్ వివరించారు. అలసాపాలా లేకుండా తిరిగే కుక్కలే ర్యాబీస్ వ్యాధి రావటానికి ముఖ్య కారణాలుగా విశ్వసించబడుతున్నవి.

భారత్‌లో సుమారు 180 లక్షల కుక్కలు వుంటే అందులో సుమారు 90 శాతం అంటువాధులు జాతీయసంస్థ నివేదికలు అంచనా వేశాయి.

జైనెటిక్ ఇంజనీరింగ్ పద్ధతిలో అభివృద్ధి చేసిన వ్యాక్సిన్‌ను మనుషులపై వుపయోగించవచ్చుగదా అనే అభిప్రాయం కూడా వెలిబుచ్చారు. కాని అటువంటి ఏ ప్రయత్నం అయినా చేసేముందు విస్తృతంగా జంతువులపై క్షేత్ర ప్రయోగాల ద్వారా ఆశ్చర్యకరమైన నిర్వహించటం అవసరం అని పరిశోధకులు మాత్రం గట్టిగా హెచ్చరిస్తున్నారు

సంప్రదాయకమైన యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్ కంటే అగ్గిపోకిన జంతువుల మస్తిష్కం నుంచి లేక "టిష్యూ కల్చర్ టెక్నిక్"ల ద్వారా తయారు చేయటం జరుగుతుంది. జెనెటిక్ ఇంజనీరింగ్ పద్ధతి ద్వారానే తయారుచేసిన యాంటీరాబీస్ వ్యాక్సిన్‌తో క్షేత్రపరీక్షలు ప్రాన్సులోనూ బెల్జియంలోనూ అరంభం అయినట్లు పదమ్సులో ప్రెంచిప్రతినిధి డాక్టర్ కె. అర్మాండ్ పేర్కొన్నారు.

కనకాలపై లేబరేటరీలో ప్రయోగాలు జరిపిన దరిమిలా తాం క్షేత్ర పరీక్షలు జరిగాయని ఆయన వివరించారు.

నందర్శించండి! నందర్శించండి!

నేడే ప్రారంభం (9-2-1989)

హోటల్ సుధా డీలక్స్

(వెజిటేరియన్ & నాన్ వెజిటేరియన్)

సిద్ధార్థ కాంప్లెక్స్, ఆర్, యస్. రోడ్, ధర్మవరం, అనంతపురం జిల్లా.

పార్టనర్స్
యస్. లక్ష్మీనారాయణ
పి. ఆంజనేయులు

నిర్వహణ
డి. వెంకటేశ్
(మేనేజింగ్ పార్టనర్)

శుభాకాంక్షలతో!
కడవల రాంకుమార్, పకలా శ్రీనివాసులు, కె. మురళీధర్
శ్రీ వాసవి సిల్క్‌ప్యాలెస్

నాసా మింట్స్



అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప తయారి

Amrutanjan Limited

ఇప్పుడు అమ్మకానికి సిద్ధంగా ఉంది

రాష్ట్రీయ పంచాంగ్

1911 శక సంవత్సరం [1989-90 క్రీ. శ.]

13 భాషలలో భారత ప్రభుత్వం విడుదల చేసింది అవి:-

(ఇంగ్లీషు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, బెంగాలీ, ఒరియా, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, అస్సామీ)

శక సంవత్సర భారత జాతీయ కేలెండరు (1911 శక సంవత్సరం 1989 మార్చి 22 నుండి మొదలవుతుంది) ఆధారంగా రాష్ట్రీయ పంచాంగం చేయబడింది. అత్యాధునిక అగోళ శాస్త్ర సిద్ధాంతాల ఆధారంగా ఎంట్రాన్సిస్ కంప్యూటరు సహాయంతో తిథి, నక్షత్రం, యోగ నిరాయణ రాసులు, స్థితులలోనికి చంద్ర గమనము, చంద్రోదయం, చంద్రాస్తమయం, సూర్య చంద్రులు, గ్రహాలను గుణించినందున, దానిలో ఇచ్చిన సమయాలు చాలా ఖచ్చితమైనవి. రాష్ట్రీయ పంచాంగంలో యిచ్చిన దేశంలోని వివిధ వర్గాల పండుగల తేదీలు ప్రామాణికమైనవి. సూర్యుడు, చంద్రుడు, ఇతర గ్రహాల స్థితిని గూర్చిన సమాచారమే గాక అగోళ శాస్త్రజ్ఞులు, పంచాంగ కర్తలు, సామాన్య ప్రజలకి నిత్యం ఉపయోగపడే సమాచారం కూడా అందులో పొందుపరచబడినది.

విక్రయ స్థలాలు

1. ది డైరక్టర్
పబ్లికేషన్స్ అస్ట్రానమీ సెంటర్
ఇండియా మెటీరియాలజికల్ డిపార్ట్‌మెంట్
ఎ-546, 'యస్'బ్లాక్ (సర్వీస్)
న్యూ అలిపూర్,
కలకత్తా-700053
(టెలిఫోన్ : 45-0321)
2. ది కంట్రోలర్ ఆఫ్ పబ్లికేషన్స్
సివిల్‌లైన్స్
ఢిల్లీ-110054.
3. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కితాబ్‌మహల్
బాబా ఖరక్ సింగ్ మార్గ్
న్యూఢిల్లీ-110001
4. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బుక్ డిపో
8, కె.ఎస్ రాయ్‌రోడ్డు
కలకత్తా-700001.
5. డైరక్టర్ జనరల్ ఆఫ్ మెటీరియాలజీ,
మౌసమ్ భవన్, లోడీ రోడ్డు,
న్యూఢిల్లీ - 110003

నేడే మీ కాపీని కొనండి
ఒక ప్రతి
వెల: రూ. 5/-
పోస్టేజి వెలో 20 శాతం అదనం రూ. 10/- లేక అంతకంటె ఎక్కువే అర్థరక్కి పోస్టేజికిగాను అదనంగా చెల్లించవలసిరావు లేదు.

మరియు భారత ప్రచురణలను విక్రయించే ఇతర ఏజంట్లు

davp 88/753

ఒరులేయవి యొనరించిన నతివర నుప్రియము తన మనంబునకు దా
పరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972

అవినీతి ఖాతాలు

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి "పల్లవించి" వదలిపెట్టిన ప్రతిపక్షనాయకుల విదేశీ ఖాతాల 'గీతాలాపనను' శ్రీ ఇందుభాయ్‌పటేల్, శ్రీ చంద్రశేఖర్ వంటి పెద్దలు తమ సన్నాయి నొక్కులతో 'శృతిమరుగు' కాకుండా కొనసాగిస్తున్నారు.

కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే పై వ్యక్తిగత కక్షతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి సంధించిన అవినీతి ఆరోపణల బాణాలు ఇప్పుడు మొత్తం జనతాదళ్, నేషనల్-ఫ్రంట్‌ల నాయకత్వాన్ని అప్రతిష్టపాలు చేసే ప్రచార వ్యూహం స్థాయిన్న సంతరించుకొన్నాయి. శ్రీ రామ కృష్ణ హెగ్డే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బెంగుళూరులోను ఆ పరిసరాలలోను గల విలువైన భూములను తన హితులకు, సన్నిహితులకు దఖలు పరిచారని తద్వారా 350 కోట్ల రూపాయల మేరకు సొమ్ము చేసుకొన్నారని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి సంధించిన బాణం ఎవరినీ ఆశ్చర్యపరచలేదు. ఆ తర్వాత శ్రీ హెగ్డే విదేశాలలో దండిగా డబ్బు దాచుకొన్నారని శ్రీ స్వామి చేసిన మరో ఆరోపణ కూడా ప్రజల దృష్టిని అంతగా ఆకర్షించలేదు. శ్రీ హెగ్డే మీద సుబ్రహ్మణ్యస్వామి ఆరోపణలు చేయడం వింత విషయంకాదని స్వామి ఆరోపణలకు అంతగా విలువ ఇవ్వవలసిన పనిలేదని అనుకోవడం జరిగింది. ఆరోపణలలో వాస్తవం ఉంటే అందుకు తగిన సాక్షాలు శ్రీ స్వామి చూపించవలసి ఉంటుంది అటువంటిదాఖలాలు బయట పడినప్పుడే శ్రీ హెగ్డేను శంకించగలం అనే అభిప్రాయంకూడా స్థిరపడింది. శ్రీ హెగ్డే సరసన వంక్తిలో మరి పెక్కు మంది ప్రతిపక్ష నాయకులను కూచోబెట్టి శ్రీ స్వామి 'వడ్డింపు' ప్రారంభించడంతో ఆయన ఆరోపణలపర్వం కొత్తమలుపు తిరిగింది. వాటికి ఒకింత ప్రాముఖ్యం గుర్తింపు కలగడం ఆరంభమయింది.

శ్రీ రామకృష్ణహెగ్డే, శ్రీ ఎన్.టి. రామారావు తదితర మొత్తం 16 మంది ప్రతిపక్ష నాయకులకు విదేశాలలో దండిగా ఖాతాలు ఉన్నాయని వాటిని ఆరా తీయించే పనిని అప్పట్లో శ్రీ రాజీవ్‌గాంధీ మంత్రి వర్గంలో ఉన్న శ్రీ వి.పి.సింగ్ స్వయంగా ఫెయిర్‌ఫాక్స్ అధినేత మైఖేల్ హెర్ట్ మన్‌కు అప్పగించారని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి చేసిన తాజా ఆరోపణ ఒకింత జాగ్రత్తగా దట్టించిన మందుగుండు సామానులా ప్రేలి కొంత ప్రభావాన్ని కనపరచినట్టే ద్యోతకమౌతున్నది. అంటే, స్వామి ఆరోపణలు నమ్మదగినవే అనే అభిప్రాయం కలిగిందని కాదుగాని వూర్తిగా కొట్టి పారేయదగిన విషయం కాదేమో అనే అనుమానానికి తావు కల్పించే విధంగా కథ నడిపించడంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆయన బృందం కృతకృత్యులు అవుతున్న సూచనలు కనుపిస్తున్నాయి. తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుల విదేశీ ఖాతాలను ఆరా తీయ వలసిందిగా ఫెయిర్‌ఫాక్స్‌ను కోరలేదని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ తాజాగా స్పష్టీకరించిన తర్వాత శిథిల జనతాపార్టి నూతన అధ్యక్షుడు శ్రీ ఇందుభాయ్ పటేల్ రంగప్రవేశం చేసి జ్యూరిచ్‌లో తాను, శ్రీ చంద్రశేఖర్ ఫెయిర్‌ఫాక్స్ అధినేత హెర్ట్‌మన్‌ను కలుసుకొన్నప్పుడు భారతీయ ప్రముఖుల విదేశీ ఖాతాల గుట్టు తెలుసుకోవలసిందిగా వి.పి.సింగ్ కోరిన విషయం ఆయన తమకు చెప్పారని బయటపెట్టి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆరోపణకు బలం కలిగించడానికి గట్టి ప్రయత్నమే చేశారు. శ్రీ ఇందుభాయ్ పటేల్ చెప్పిన దాంట్లో నిజమెంతో అబద్ధమెంతో తేల్చి చెప్పగలవారు ఇద్దరే ఇద్దరు. ఒకరు ఫెయిర్‌ఫాక్స్ అధినేత హెర్ట్‌మన్, రెండోవారు జనతాదళ్ సారథులలో శల్యుడి వంటి వాడైన శ్రీ చంద్రశేఖర్. మొన్న సోమవారంనాడు బొంబాయిలో పత్రికా విలేఖరులు శ్రీ చంద్రశేఖర్‌ను చుట్టుముట్టి శ్రీ ఇందుభాయ్ పటేల్ చెప్పిన దాంట్లో వాస్తవం ఉందో లేదో తేల్చి చెప్పవలసిందని కోరగా ఆయన లౌక్యాన్ని ప్రదర్శించి సమాధానాన్ని దాటవేశారు. శ్రీ ఇందుభాయ్ ప్రకటనతో శ్రీ వి.పి. సింగ్‌పై తలెత్తిన అనుమానాన్ని తొలగనివ్వకుండా ఆ విధంగా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారన్నమాట.

బోఫోర్స్"ముడుపుల" నిజమేనని నమ్మడానికి ఆస్కారమిచ్చే నవివరమైన ఆధారపత్రాలను "దిహిందూ" వంటి పత్రికలే విస్తారంగా ప్రచురించిన తర్వాత కూడా దోష నిరూపణకు, దోషులను శిక్షించడానికి సమాయత్తం కాకుండా ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మూగనోము పట్టడం ఆయన ప్రభుత్వం నిజాయితీని శంకించక తప్పని పరిస్థితి సృష్టించింది. ఈ తరుణంలో ప్రతిపక్ష నాయకుల మీద బురదచల్లి వారిని కూడా బోఫోర్స్ వంటి విదేశీ సంబంధమైన ఆర్థిక కుంభకోణంలో ఇరికించడం ద్వారా అందరూ ఆ తానులోని ముక్కలే అనిపించేటట్టు చేస్తే రేపటి ఎన్నికలలో తమ పరువు కొంత నిలుస్తుందని శ్రీ రాజీవ్‌గాంధీ ఆయన వర్గీయులు భావించి ఉండవచ్చు. ఆ ఉద్దేశంతోనే శ్రీ సుబ్రహ్మణ్య స్వామి బృందాన్ని ప్రతిపక్ష నేతలపై ఆరోపణలు చేసే పనికి వినియోగించి ఉంటే ఉండవచ్చు. శ్రీ సుబ్రహ్మణ్య స్వామిగాని ఆయన జతగాళ్లు గాని తమ ఆరోపణలకు ఖచ్చితమైన ఆధారాలు చూపినప్పుడే వాటిని ప్రజలు విశ్వసిస్తారు. అయితే అంతవరకూ ప్రతిపక్ష నాయకుల పరువు ప్రతిష్ఠల మీద ఒక చిన్న ఘట్టుతెర లాగ ఈ ఆరోపణలు పనిచేస్తాయి.

రాజకీయ నాయకులు పెరుగుతున్న తమ ప్రత్యర్థుల పేరు ప్రతిష్ఠలను దెబ్బతీయడానికి ఎంత ఘోరమైన, మరింత నీచమైన ఆరోపణలైనా చేసే స్వేచ్ఛ ప్రమాదకరమైనది. తగిన దాఖాలాలు చూపి వాటిని రుజువు చేయగల చేవ లేనివారు ఆరోపణలు చేయకుండా ఉండే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాటు ఏదైనా జరగవలసి ఉంది. రాజకీయ నాయకులు నోటికి తాళం వేయాలని కాదుగాని దానికి క్రమ శిక్షణ నేర్పవలసిన అవసరం ఉంది.

ప్రజాస్వామ్యంలో ఎగువసభ పాత్ర

ఆధునికయుగంలో అనేక దేశాల్లో రెండు చట్టసభలు ఉన్నాయి. సోవియట్ యూనియన్‌లో కూడా ఈ రెండు సభలు ఏర్పాటు కన్పిస్తుంది. సుప్రీం సోవియట్‌లో జాతీయసభ, రాష్ట్రాల సభలు వేరు వేరుగా ఉన్నాయి. నార్వేలో ఒకే సభగా ఎంపికయ్యే స్టోర్టింగ్ ఆ తర్వాత 'స్టోర్టింగ్', 'వోడెల్‌స్టింగ్' అనే రెండు సభలుగా విడిపోతుంది. కానీ కొన్ని దేశాల్లోరెండవ సభను రద్దు చేస్తున్నారు. న్యూజిలాండ్ తన రెండవ సభను 1950లో రద్దుచేసింది. డెన్మార్క్ 1954లో, నెబ్రాస్కా రాష్ట్రం 1939లోనే తమ రెండవ సభని రద్దు చేసాయి.

కొన్ని దేశాల్లో దిగువసభ చాలా ప్రశస్తమైందని అనుకుంటూ ఉంటారు. మన లోకసభ ప్రజాప్రతినిధుల సభ. కానీ అమెరికాలో ప్రజాప్రతినిధులసభ మొదటి సభ కాగా, ద్వితీయసభ అయిన సెనెట్‌ని ఎంతో శక్తి సామర్థ్యాలు కల చట్టసభగా ప్రవీణులు రూపొందించారు.

కప్పు-సాసర్

జార్జివాషింగ్‌టన్ ద్వితీయ సభ అవశ్యకతని గురించి వర్ణిస్తూ "ఎంతో వేడిగా ఉండే ద్రవాన్ని కప్పులో నుంచి సాసర్‌లోకి వంచి చల్లార్చినట్లు" అని ఆయన ఉభయ సభలని పోల్చారు. రోమన్‌ల సెనెట్, బ్రిటన్‌లోని హౌస్ ఆఫ్ లార్డ్స్ ప్రజాస్వామ్య వ్యవస్థలో రూపొంది అద్వితీయమైన ఖ్యాతినార్జించాయి.

20వ శతాబ్దారంభంలో అనేక ఆధునిక రాజ్యాంగాలు రాయబడ్డాయి. అవి ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధికి ఎంతో తోడ్పడటమే కాక ద్వితీయ సభ అవసరాన్ని కూడా గుర్తించాయి.

ఎగువ సభ ప్రయోజనాలు

రెండవ సభ అవసరాన్ని, ఉపయోగాన్ని జాన్ స్టూవర్ట్ మిల్, హెన్రీ సెడ్జ్‌విక్, థామస్ మెయినీ వంటి వారు గుర్తించారు. రెండవ సభలో ఉండే విశేష ప్రాతినిధ్యం వల్ల మొదటి సభ త్వరపడి చేసిన నిర్ణయాలను జాగ్రత్తగా, సమతూకంగా చర్చించడానికి వీలు కలుగుతుంది. దిగువ సభలోని రాజకీయవాదుల అభిప్రాయాలు సాధారణంగా తమతమ రాజకీయ పక్షాల అభిప్రాయాలతో ముడి పడి ఉంటాయి. ఇందుకు భిన్నంగా ఎగువ సభ వివేకంతో ఆవేశాలకి లోను కాకుండా తన చర్చలను హుందాగా నిర్వహిస్తుంది. ఈ ఎగువ సభలో సభ్యులుగా వివిధ రంగాలలో నిష్ణాతులై, రాజకీయ పక్షాల తరపున ఎన్నికలలో నిలబడేందుకు వెనుకాడే వ్యక్తులు ఉంటారు.

దిగువ సభలో తొందరపాటుతో సరిగా చర్చించక ఆమోదించిన బిల్లులని న్యాయ స్థానాలలో సవాలు చెయ్యవచ్చు. అందువల్ల తాము ప్రవేశపెట్టిన బిల్లులని పున: పరిశీలించుకునే అవకాశం ప్రభుత్వానికి ఎగువ సభలో లభిస్తుంది. హడావుడిగా లేదా ఏవో ప్రయోజనాలని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన బిల్లులు చట్టాలు కాకుండా ఎగువ సభ ఆపగలదు. ఎగువ సభలో మంచి దిట్టలు ఉంటారు కాబట్టి వారు రాజ్యాంగాన్ని పరిరక్షించగలరు. శాసన సభ విధానాలను, కార్యక్రమాలను ఎగువ సభ క్రమ బద్ధం చేస్తుంది. ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాల ప్రయోజనాలను రక్షించే ప్రధాన బాధ్యత ఎగువ సభ నిర్వహిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో రద్దు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఎగువ సభలో తమ పార్టీకి బలం లేదని రాష్ట్రంలో దానిని రద్దు చేసారు.తెలుగుదేశం ప్రభుత్వం అనేక బిల్లులను త్వరగా చట్టాలు చేయాలని భావించింది. కానీ వాటిలో కొన్నిటిని రాజకీయ ఉద్దేశాలతో కూడుకున్నవన్న కారణంగా ఎగువ సభ ప్రతిఘటించింది. ఫలితంగా శాసన మండలి రద్దయింది. అందువల్ల ప్రభుత్వ ఖజానారు అదా అయింది చాలా స్వల్పం.

తమిళనాడులో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం ఎక్కువ మునిసిపాలిటీలు డి.ఎం.కె. వశం అయినాయి. అందువల్ల కౌన్సిల్ ఎన్నికలలో కూడా డి.ఎం.కె. అభ్యర్థులే ఎన్నిక య్యారు. దీని ఫలితంగా అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి కీ. శే. ఎం. జి. ఆర్. ఎగువ సభ అవసరం లేదంటూ దానిని రద్దు చేసారు.

తమిళనాడులో పునరుద్ధరణ

ద్రావిడ మున్నేట్ర కజగం అధికారంలోకి వచ్చిన వెంటనే శాసన మండలిని పునరుద్ధరించటానికి సంకల్పించింది. ఎన్నికల ముందు కూడా కౌన్సిల్ పునరుద్ధరణ విషయం పార్టీ ఎన్నికల ప్రణాళికలోకూడా పొందుపరిచారు. అనేక మునిసిపాలిటీలు డి.ఎం.కె. అధీనంలో ఉండటం వల్ల రాబోయే కౌన్సిల్‌లో కూడా వారికి మంచి మెజారిటీ లభించవచ్చునని ఆశిస్తు న్నారు.

అరవై ముగ్గురు సభ్యులు కల ఈ ఎగువ సభలో 21 మంది అసెంబ్లీ నియోజక వర్గాల నుండి, 21 మంది వేర్వేరు నియోజక వర్గాల నుండి శాసన మండలికి ఎన్నిక అవుతారు. గవర్నరు, ముఖ్యమంత్రి సలహా మేరకి 9 మందిని నామినేట్ చేసుకుంటారు. మరో ఆరుగురు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గాల నుండి ఎన్నిక అవుతారు.

డి.ఎం.కె. దాని సహచరులైన మార్క్సిస్టులతో కలిసి 170 మంది సభ్యులు ఉన్నారు. 12 మొదటి ఓట్లలో ఒక అభ్యర్థి ఎన్నిక అయేందుకు అవకాశం ఉన్నది లెజిస్లేటివ్ కౌన్సిల్ పునరుద్ధరణ కోసం మొదట ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి మూడింట రెండు వంతుల మెజారిటీతో దానిని ఆమోదించాలి. సి.పి.ఐ.(ఎం) సభ్యులు 15 మంది ఉన్నారు. సిద్ధాంతపరంగా వారు దానిని వ్యతిరేకించినా 26 మంది ఉన్న కాంగ్రెస్ (ఐ) వారు ఆ తీర్మానాన్ని బలపరిచి కౌన్సిల్ పునరుద్ధరణకి దోహదం చేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. శ్రీ కరుణానిధి చక్కగా ఆలోచించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. తమ పార్టీలో ఉన్న పేరాశలని, నిస్పృహులని ఈ విధంగా ఎగువ సభకి పంపగలుగుతారు.

కర్ణాటకలో కొనసాగింపు

కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీ హెగ్డే కూడా తమ రాష్ట్రంలో ఎగువ సభని కొనసాగించారు. ఇప్పుడు శ్రీ బొమ్మయ్ కూడా దానిని కొనసాగిస్తున్నారు. ఇది వారి ఒద్దిక కుశలత, సూక్ష్మపరిజ్ఞానానికి నిదర్శనం మనం అధికారంలో ఉంటామూ లేదా అన్నది కాదు ప్రశ్న. దీర్ఘకాలపు ప్రయోజనాలతో ఏర్పాటుచేసిన రాజకీయ వ్యవస్థలు విజయవంతంగా పని చేయాలి ప్రజాస్వామ్యం విజయవంతం కావటానికి ఎగువ సభ, దిగువ సభ కలిసి కట్టుగా పని చేయాలన్నది శ్రీ కరుణానిధి నమ్మకం.

ప్రపంచ దేశాలన్నిటిలో విస్తృత అధికారాలు కల ఎగువ సభగా అమెరికన్ సెనేట్‌ని ఉదహరిస్తారు. మన దేశంలోని ఎగువ సభలో ఎంపిక కాబడిన, నామినేట్ చేయబడిన రెండు వర్గాల సభ్యులు ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు. రెండు సభల మధ్య ఏదైనా విషయంలో విభేదం ఏర్పడితే ఆ సభల సంయుక్త సమావేశానికి మన రాజ్యాంగం వీలు కల్పించింది రాజ్య సభలో ఆర్థిక బిల్లులని ప్రవేశ పెట్టరు "ఎగువ సభ దిగువ సభల కలయికే పార్లమెంట్" అని భారత తొలి ప్రధాని నెహ్రూ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నడిపించవలసిన పవిత్ర బాధ్యత ఎగువ సభపై ఉన్నది.

తమిళనాడులో శ్రీ కరుణానిధి ఎగువ సభని ఏర్పాటు చేసిన తర్వాత విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఎ. పి. వెంకటేశ్వరన్‌ని కూడా ఎన్నిక చేయించి శ్రీలంక, తదితర సమస్యలని పరిష్కరించాలని ఆశిస్తున్నారు ఏది ఏమైనా ఎగువ సభ పునరుద్ధరణ అన్నది శ్రీ కరుణానిధి తల పెట్టిన విప్లవాత్మక చర్య అని చెప్పాలి ఇది అందరూ హర్షించదగిన విషయం

-డా. అగరాల ఈశ్వరరెడ్డి

లేఖలు

ఆదుకోవాలి

చేసుకు... పార్టీ... కుమార్... రోజుల ఇంతమంది... తినటానికి తిండిలేక చేసుకోవటానికి ఎలిలేక దస్తుంటే కన్నీళ్లతోనూ ఉన్నారంటే ఏమనుకోవాలి? వేలికి లెక్కనవ్వడు మాత్రం చెబుతారు యీ దేశంలో తిండి తయారవాత రెండవది. ఒట్టి అని కాపీ బట్టనేనే చేనేతపారిశ్రామికుడిని గురించి ఎవరు పట్టించుకుంటున్నారు? చేనేతపరిశ్రమ నవర్‌లామ్స్ ధాటికి తట్టుకోలేక పోరున్నది దానికి తోడు నూలుధరంగులు రేటు విపరీతంగా పెరిగిపోయినవి ఎవర్‌లామ్స్ మీదఇంత వెడల్పుకి మించి తయారుచేయరాదని ఏవో కొన్నిరకాలే తయారుచేయాలి అని నిబంధన ఉన్నది అది అధ్వితంగా అమలు జరిపి నోళ్లో నాలుకలేని చేనేత పారిశ్రామికులను ఆదుకోవలెనని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు విన్నవించుకుంటున్నాము.

ఉద్దంటి రాజమురళీబాబురావు, బలవరం(సోసైటీ, బలవరం రేపల్లెతాలూకా (గుంటూరు)

భూమిశిస్తు ఎంత ?

అయ్యా! భూమిశిస్తు వసూలు విషయమై అనేక అవకతవకలు జరుగుచున్నవి. "మెట్టభూమికి శిస్తు రిసివేన్ నట్టు" ముఖ్యమంత్రి గారెన్నడో ప్రకటించియున్నారు. క్రోసూరు మండలంలో యు 1కి ది3/- సుండి ది 40/ వరకు వసూలు చేస్తున్నాడు.

పెంచిన నీటితీర్వాపై హైకోర్టువారు "స్టే" ఉత్తర్వులిచ్చియున్నారు ది85 -/లుచొప్పునవసూలుచేస్తున్నాడు.మండలంలోని అధికారులెవ్వరూ సరియైన సంఖ్యను చెప్పుటలేదు. అమాయక ప్రజలు జప్తులుఅను భయంవల్ల వారు కోరిన రీతిగా చెల్లించి చేతులు దులుపుకొనుచున్నారు. ఇట్టిఅరాచకపు వర్తనియలను వెంటనే తొలగించి పేదవలసియున్నదిగాన సంబంధిత అధికారులు గుంటూరు జిల్లాలో ఎస్. ఎస్. పి. క్రింద మాగాణికి యు1కి ఎంతమెట్ట ఎంతవర్షాధారపు మెట్ట ఎంత సొమ్ము చెల్లించవలెనన్న వివరములువిశదపరచడం ఎంతైనా అవసరం.

పి. సోమయ్య హన్సనాదాద్-532411 వయా చెల్లంగొండ,

విజ్ఞప్తి

అయ్యా! ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లే-ఈయేడు "జూదం" అనే అంశంపై రాష్ట్ర నలుమూలల నుండి రచనలను ఆహ్వానిస్తున్నాము. తెలుగు భాషలో స్వదస్తూరితో చక్కగా వ్రాసి.పోటీ తగుస్థాంపులు జోడించి జత పరచి 1989 ఫిబ్రవరి 28వ తేదీలోగా పోస్టు ద్వారా పంపవలసినదిగా కోరుచున్నాను.

కన్నెగంటి హరనాథ్ కార్యదర్శి ధర్మవిజయంనరసరావుపేట.522601

సంఘజీవులు

ఓ ఆదివారం ఉదయం హాయిగా అల్పాహారం ఆరగించి ఆదివారం స్పెషల్ చదువుకుంటూ సుఖాసీనుడనై యుండగా హటాత్తుగా ఓ అయిదారుగురు కొత్త మొహాలు చొరవగా వరండాలోకొచ్చి- "నమస్కారమండీ!" అన్నారు ముక్తకంఠంతో. నేను ప్రతి నమస్కారం చేసి "కూర్చోండి!" అని కుర్చీలు చూపించాను.

కొత్త మొహాలు కూర్చున్నారు. అందులో ఓ బుర్రమీసాల మొహం "నా పేరు అర్జునరావండీ!" అన్నాడు.

"సంతోషం!- ఏం పనిమీద వచ్చారు?" అన్నాను.

"ఏం లేదండీ! మనం ఎవరిగొడవలో వాళ్లు ఉండటంవల్ల మన పేట గొడవ పట్టించు కునే నాధుడు లేకుండా పోయాడు. రోజ్జంతా ఎంత అధ్వాన్నంగా ఉందో చూస్తూనే ఉన్నారుగా. వాహనాల సంగతి వదిలెయ్యండి- మనుషులు నడవటానికైనా వీల్లేకుండా ఓ పెద్ద మురుక్కాలవలా తయారయింది. వీధి దీపాలు లేవు. కార్పొరేషన్ పంపులు లేవు. ఇలాంటివే ఇంకా ఎన్నో సమస్యలున్నాయి మన వీధికి! ఆ సమస్యలన్నీ పరిష్కరించుకోవాలంటే మన పేటలో వాళ్ళం అంతా కలసి ఒక సంఘంగా ఏర్పడాలి! సంఘం శరణం గచ్ఛామి అన్నారు గదండీ! అంచేత మీలాంటి పెద్దలంతా యీ సంఘంలో చేరి సహకరించాలి!" అన్నాడు అతి వినయంగా రసీదు పుస్తక మొకటి నా ముందుంచుతూ.

అతి వినయం ధూర్త లక్షణం అని ఎప్పుడో విన్న మాట గుర్తొచ్చింది. అసలా మొహాలు చూస్తుంటే నాకెందుకోగానీ నమ్మకం కలగలేదు. నిర్మొహమాటంగా చెప్పేశాను- "సారీ! ఏమనుకోవద్దు. నాకీ సంఘాలన్నా- ఆ పేరుతో జరిగే వ్యవహారాలన్నా చెడ్డ చిరాకు! క్షమించండి!" అంటూ నా ముందుంచిన రశీదు పుస్తకం తిరిగి అతనిచేతుల్లో పెట్టేశాను. వాళ్ళు ఒకరి మొహాలు ఒకరు చూసుకుని- నన్ను అదోరకంగా చూస్తూ వెళ్ళిపోయారు.

పక్క యింటి చలపతిరావుగారూ, ఎదురింటి సుబ్బారావుగారూ- మొహమాటపడి చెరో ముప్పాయి చందాగా సమర్పించుకున్నారని తర్వాత తెలిసింది. నేనేమీ చెయ్యి

జారనందుకు వాళ్ళు నన్ను చూసి అసూయపడ్డారు కూడా.

అయితే ఆశ్చర్యం- మరో వారం తిరక్కుండానే మా వీధిలో లారీలతో కంకర తోలటం మొదలయింది. మరో నెల రోజుల్లో చక్కని తారు రోడ్డు తయారయింది. వీధి దీపాలు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. డ్రైనేజి బాగయింది. కార్పొరేషన్ పంపులు మరో నెల రోజులకల్లా వీధిలో మంచినీటి కరువు తీర్చుతూ వెలిశాయి- పేట పేటంతా ఒక్కసారిగా మంత్రించినట్టు బాగుపడింది.

మూడు నాలుగు నెలల తర్వాత ఓ రోజు 'వాళ్ళు' మళ్ళీ మా యింటికి వచ్చారు. ఈసారి వాళ్ళని కాఫీతో సత్కరించి అభినందించాను. వాళ్ళు సిన్సియారిటీని శంకించినందుకు క్షమాపణ చెప్పుకున్నాను.

"అందులో ... సార్! పుట్ట గొగుల్లు ... తాని, నెలాఖరు ... అంచేత- నాకు రెండు రోజుల్ టైం ఇవ్వండి"

"అబ్బే! లాభం లేదు సార్! ఏమనుకోకండి! ఈ రోజు రాత్రికే హైదరాబాదు వెళ్తున్నాం మంత్రిగారు రేపే రమ్మని ఫోన్లో చెప్పారు ఓ వారం పది రోజుల్లో మొత్తం వ్యవహారమంతా సెటిల్ చెయ్యాలి ఈ కలెక్టర్ మారిపోయే లోపు మనకి శాంక్షన్ ఆర్డరు పడిపోవాలి కనక టైము లేదు. మీరు సాయంత్రం లోపు చూడండి! మళ్ళీ సాయంత్రం ఓసారి తమ దర్శనం చేసుకుంటాం!" అంటూ వాళ్ళు వెళ్ళిపోయారు

నానా అగచాట్లూ పడి అయిదొందలూ తెచ్చి సాయంత్రానికి ఎలాగో వాళ్ళకి ఇచ్చాను రసీదు ఇచ్చి ఏదో అప్లికేషను మీదసంతకం చేయించుకుని, థాంక్సు చెప్పి వాళ్ళు వెళ్ళిపోయారు.

ఎదురింటి సుబ్బారావుగారూ,- పక్క యింటి చలపతిరావుగారూ కూడా మెంబర్లుగా చేరిపట్టు చెప్పారు.

ఓ వారం తర్వాత ఓ రోజు సుబ్బారావుగారు పొద్దున్నే పేపరు చేత్తో పుచ్చుకొని కొంపలు మునిగినట్టు పరుగెత్తుకొచ్చారు

"చూడండి గురువుగారూ- ఈ ఘోర వార్త!" అటూ పేపరు నా చేతికిచ్చారు. అందుకుని కంగారుగా చదివాను.

"హౌసింగ్ సొసైటీ పేరుతో అనేక వేల మందికి టోపీ! మోసగాళ్ళ ముఠా పరారీ!" నాకు కళ్ళు తిరిగినట్టనిపించింది

"కార్పొరేషన్ వాళ్ళే రోడ్లన్నీ బాగు చేయించి, పంపులూ గట్రా కూడా పెట్టించారటండీ! ఈ టోపీల సంఘమూ చేయించలేదు నా బొందా లేదు!" చలపతిరావుగారు చెబుతున్నారు.

"సంఘం శరణం గచ్ఛామి!" అంటూ రేడియోలో సూక్తి సుధ వినిపిస్తోంది!

-వేదాంతం శరచ్చంద్రబాబు

మహాభారతం

సంస్కృతమూలం: వేదవ్యాస మహర్షి
తెలుగుసేత: రాంపల్లి శ్రీరామచంద్రమూర్తి

ముప్పదియారవ యధ్యాయము

[గత సంచిక తరువాయి]

శౌనక ఉవాచ (శౌనకుడు పలికెను)

శ్లో॥ ఆఖ్యాతాభుజగాస్తాత! వీర్యవన్తోదురాసదాః
శాపంతంతేవిజ్ఞాయ! కృతవన్తఃకిముత్తరం 1

భా॥ సూతనందన! బలపరాక్రమములు కలిగినట్టియు సమీపించుటకు సాధనమకానట్టి సర్పములను గూర్చి వర్ణించి చెప్పితివి. తల్లి శాపమును గూర్చి తెలిసికొన్న నాగులు శాప నివారణకేమిచేసిరి?

సౌతిరువాచ (ఉగ్రశ్రవుడు పలికెను)

శ్లో॥ తేషాంతు భగవాన్ శేషః! కద్రూంత్యక్త్వా మహాయశాః
ఉగ్రంతపస్సమాతస్థే! వాయుభక్షోయతవ్రతః 2

భా॥ నాగులలో పెద్దవాడైన శేషుడు తల్లిని విడిచిపెట్టి కఠినతపము ప్రారంభించి కేవలము గాలిపీల్చు సంయమ పూర్వకమైన వ్రతము పాటింపదొచ్చెను

శ్లో॥ గన్ధమాదనమాసాద్య! బదర్యంచతపోరతః
గోకర్ణేపుష్కరారణ్యే! తథాహిమవతస్తటే 3
తేషు తేషు చాపుణ్యేషు! తీర్థేష్వాయతనేషుచ
ఏకాన్త శీలోనియతః! సతతం విజితేన్ద్రియః 4

భా॥ గంధమాదన పర్వతము, చేరి బదరికాశ్రమ తీర్థమున తపము చేయదొడంగెను తరువాత గోకర్ణము పుష్కరము హిమవత్పర్వత తట సమీప ప్రదేశములున్నగు రకరకములైన పుణ్యతీర్థములకు దేవాలయములకు చేరి నియమవరుడై నిరంతరమింద్రియ నిగ్రహముతో ఏకాంతవాసమొనరించుచుండెను.

శ్లో॥ తప్యమానంతపోఘోరం! తందదర్శపితామహః
సంశుష్కమాంసర్మీర్క్ష్మాత్యయుం! జటా చీరధరం మునిం 5
తమ బ్రవీత్పృథుధృతిం! తప్యమానంపితామహః
కిమిదంకురుషేశేష! ప్రజానాం స్వస్తివైకురు 6

భా॥ శేషుడు గోరతపమొనరించుట బ్రహ్మ చూచెను. వాని శరీరమున మాంసము చర్మము నాడులు ఎండిపోయినవి. శిరమున జడలు దేహమున నారబట్టలు దాల్చి మునివృత్తి నవలంబించి యుండెను. నిజమైన ధైర్యముతో నాశేషుడు నిరంతరము తపమునందు మునిగియుండెను. ఇదియంతయు చూచి బ్రహ్మ వానిని సమీపించి శేష! నీవేమి చేయు చున్నావు? సమస్త జనులకును మేలు కలిగించు పని నాచరింపుము.

శ్లో॥ త్వంహితిత్రేణతపసా! ప్రజాస్తాపయసేనఘ
బ్రూహి కామం చమేశేష! యస్తేప్రాదివ్యవస్థితః 7

భా॥ ఓ పుణ్యాత్ముడ! నీ తీవ్ర తపస్సు ప్రజలకు తాపము పుట్టించుచున్నది. కావున నీ మనసులోని కోరిక యేమియో చెప్పుము.

శేష ఉవాచ (శేషుడు పలికెను)

శ్లో॥ సోదర్యామమసర్వేహి! భ్రాతరోమన్దచేతసః
సపాత్రైర్నోత్సహేవస్తుం! తద్భవానమనుమన్యతాం 8

భా॥ నా సోదరులెల్లరును మందబుద్ధులు కావున వారితో కలసియుండుట నాకిష్టములేదు. కావున అందుకు నాకనుమతి యొసంగుము.

శ్లో॥ అభ్యసూయన్తినతతం! పరస్పరమ మిత్రవత్
తతోహంతప ఆతిష్ఠం! నైతాన్ పశ్యేయమిత్యుత 9

భా॥ నాసోదరులెల్లరును ఎల్లప్పుడు శత్రువులవలె నొకరి తప్పులోకరు విమర్శించుకొను చుందురు కావున వారు అవిధముగా తగువులాడుకొనుట చూడదాలక తపమొనరించు చుంటిని. (సశేషం)

సూక్తిముక్తావళి

సరాజ్యం ప్రాప్తమిత్యేవ వర్తితవ్యమ సాంప్రతమ్
(భారతం)

-అధికారం వచ్చింది కదా అని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకూడదు. ఎప్పుడో ఉత్తమ్పుడు అ అధికారానికి పతనం తప్పదు.

గంటల పంచాంగం

శ్రీ విభవ నామ సం. మాఘ మాసం బుధవారం శు. విదియ.

1989వ సం. ఫిబ్రవరి 9, గురువారం శు. చవితి రా. 12.29, ఉ.భా. రా. 2.42. వర్జ్యం: ప. 1-41 మొదలు 3-08 వరకు.

1989వ సం. ఫిబ్రవరి 10, శుక్రవారం, శు. పంచమి రా. 9-45, రేవతి రా. 12.43 వర్జ్యం ప. 1-42 మొదలు 3-10 వరకు.

మేషం : శ్రద్ధతో వ్యాపార కార్యాన్ని సానుకూలం చేసికొంటారు. రాజకీయాలందు చెప్పదగిన మార్పు రానున్నది. ప్రత్యేకాధిపతులకు మేలే.

వృషభం : సభా మర్యాదయున్నది. ప్రసిద్ధులతో సాహచర్యమున్నది. మాటకు విలువ పెరుగుతుంది. రాజకీయ వాదులకు మేలైన దినంగా గుర్తించాలి.

మిథునం : నల్గురిలో ప్రతిష్ఠ యున్నది. ఆశయ సిద్ధికి అనుకూల దినం. రాజకీయాలందు మేలున్నది. ఇంట శుభం జరుగుట నిశ్చయం. గృహాన్ని బాగుచేసికొంటారు.

దినఫలం

కర్కాటకం : శుభ సమయం. వృత్తి యందు పెంపు, ధనార్జనకు అవకాశం, వ్యాపార లాభం. అప్రయత్నంగా ధనం అందవ

విశ్వదర్శనం

ముజాహిదీన్‌ల శిగపట్లు

ఆఫ్ఘనిస్తాన్‌లో పోరాటం ఉధృతం కాగా, మరో ప్రక్క సమస్యకు రాజకీయ పరిష్కారం సాధించేందుకు వివిధ పక్షాల వారు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏది ఏమైనా సరే నజీబుల్లా నాయకత్వానగల ప్రభుత్వం వుండటానికి వీలు లేదని ముజాహిదీన్ నాయకులు పట్టు పట్టారు. చైనా పర్యటన ముగించుకుని, సోవియెట్ విదేశాంగ మంత్రి షెవర్నాడ్జె పాక్ రాజధాని ఇస్లామాబాద్ వచ్చారు. ఒక రోజు వుండామనుకున్న షెవర్నాడ్జె తన ప్రయాణాన్ని వాయిదా వేసుకుని ఇస్లామాబాద్‌లో మంతనాలు సాగిస్తున్నారు. ముజాహిదీన్‌లకు అండగా వుంటున్న ఇరాన్ నుంచి కూడా, ఆదేశ విదేశాంగ మంత్రి అలీ అక్బర్ వెలయతి పాకిస్తాన్ వచ్చారు. అలాగే ఆఫ్ఘనిస్తాన్‌లో ఐ. రా. స. సహాయ కమిటీ సమన్వయ కర్తగా వున్న ప్రిన్స్ సద్రుద్దీన్ ఆగా ఖాన్ కూడా ఇస్లామాబాద్ వచ్చారు.

20 ఏళ్ళ తర్వాత రష్యా విదేశాంగ మంత్రి పాకిస్తాన్ రావడం ఇదే ప్రథమం. పాక్ విదేశాంగ మంత్రి షహబ్ జాదాయా కూబ్ ఖాన్‌ను, అధ్యక్షుడు ఘులామ్ ఇషాన్‌ఖాన్‌ను, ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టోను కలుసుకుని ఈయన సంభాషణలు జరిపారు.

తొమ్మిదేళ్ళుగా కొనసాగుతున్న వివాద పరిష్కారానికి కలసి రావలసిందిగా ముజాహిదీన్ నాయకులకు నచ్చ చెప్పవలసిందిగా పాక్ నాయకులను, సోవియెట్ విదేశాంగ మంత్రి కోరారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో విశాల ప్రాతిపదికగల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అవసరమన్న విషయాన్ని పాక్, రష్యా నాయకులు ఆమోదించారు. కాని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా, దానిలో కాబూల్‌లో అధికారంలో వున్న పి.డి.పి.ఎ. పార్టీకి ప్రాతినిధ్యం వుండరాదని ముజాహిదీన్‌లు అంటున్నారు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు ముందు సంప్రతింపులకమిటీ ఏర్పడగలదని తెలుస్తోంది.

పెషావర్‌లో వున్న ఆఫ్ఘన్ తిరుగుబాటు నాయకులతో ఇరాన్ విదేశాంగ మంత్రి వెలయతి చర్చలు జరిపారు. సంప్రతింపుల కమిటీ (షూరా)లో సీట్ల కేటాయింపు పద్ధతిపై కూడా తిరుగుబాటు నాయకులు పేచీకి దిగినట్లు తెలుస్తోంది.

పెషావర్‌లోని ముజాహిదీన్ నాయకులకు, ఇరాన్‌లోని షియా ఆఫ్ఘన్ తిరుగుబాటు నాయకులకు మధ్య విభేదాలు పరిష్కరించడానికి వెలయతి ఈ సంభాషణలు జరుపుతున్నారు. ఈ సంభాషణలలో పాక్ విదేశాంగ మంత్రి యాకూబ్‌ఖాన్ కూడా పాల్గొన్నారు. ఇరాన్‌లో ఎనిమిది, పాకిస్తాన్‌లోని పెషావర్‌లో ఏడు, తిరుగుబాటు గ్రూపులు పని చేస్తున్నాయి. వీటి మధ్య విభేదాలున్నాయి. సంప్రతింపుల కమిటీలో తమకు 120 సీట్లు కావాలని ఇరాన్‌లోని తిరుగుబాటు గ్రూపులు కోరగా, 90 సీట్లు మాత్రమే ఇస్తామని పెషావర్ గ్రూపులు అంటున్నాయి. ఇరాన్, సౌదీ అరేబియాలు కలసి, కాబూల్‌లో తమ ఆధీనంలో వుండే తిరుగుబాటు దళాల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడానికి ప్రయత్నిస్తున్నవని పాకిస్తాన్ విమర్శిస్తున్నది. దీన్నిబట్టి ముజాహిదీన్ పేరుతో అటు ఇరాన్‌లోగాని, ఇటు పాకిస్తాన్‌లోగాని వుంటున్న ఆఫ్ఘన్ తిరుగుబాటు ముఠాల మధ్య సామరస్యం కుదిరే సూచనలు కనిపించడం లేదు.

శ్రీ.టి.అట

మార్కోస్ చివరి కోర్కె

ఫిలిప్పీన్స్‌లో [illegible] తిరుగులేని నాయకుడుగాను చెలామణి అయిన ఫెర్డినాండ్ మార్కోస్ ప్రజల చేత దేశం నుంచి తరిమివేయబడ్డాడు.

ఈయనగారు, భార్యతో సహా బయలుదేరి, బోలెడంత డబ్బు, బంగారం, విలువైన సామాగ్రి తీసుకుని అమెరికా పారిపోయాడు. అమెరికాలో కూడా కాంగ్రెస్‌లో పెట్టుబడులు పెట్టి డబ్బు సంపాదించాలనుకున్నాడు. అక్కడ ఈయన ఆటలు సాగక పోగా, అమెరికా ఆధీనంలో పసిఫిక్‌లో వున్న హొనొలులూ దీవులకు పంపబడ్డారు. ఆ దీవుల్లో మార్కోస్ దాదాపు బందీగా వున్నాడని చెప్పవచ్చు. ఆయన వయస్సు 71 సంవత్సరాలు. అధికారాంతము నందు ఆయన పడుతున్న పాట్లు ఇంతింత కాదని తెలుస్తోంది.

'నేను ఎంతో కాలం బ్రతుకుతానన్న ఆశ లేదు. నన్ను నా దేశానికి తీసుకుపొండి. అక్కడే మరణిస్తాను. ఇదే నా చివరి కోర్కె,' అని మార్కోస్ అన్నాడట. ఫిలిప్పీన్స్ ఉపాధ్యక్షుడు సాల్వడార్ లారెల్ హవాయ్ దీవిలోని హొనొలులూవెళ్ళి మార్కోస్‌ను కలుసుకుని ఫిలిప్పీన్స్ రాజధాని మిలాకు తిరిగి వచ్చారు.

'మార్కోస్ ఏ సమయంలోనైనా మరణించే అవకాశం వుంది. గుండె దెబ్బ తిన్నది. హృదయ చలనం సక్రమంగా వుండటం లేదు. శ్వాస కోశం సరిగా పని చేయడం లేదు,' అని వైద్యులు కూడా చెప్పారు.

శస్త్ర చికిత్స అనంతరం మార్కోస్‌ను ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో వుంచారు. ఈ విషయాలు తెలిసినందున, ఫిలిప్పీన్స్ ప్రభుత్వం ఏ నిర్ణయానికి వస్తుందో వేచి చూడాలి.

'నన్ను ఎలాగైనా సరే నా దేశానికి తీసుకుపొండి. విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు చనిపోయినా సరే నాకిష్టమే, అని కూడా మార్కోస్ అన్నట్లు పేర్కొనబడింది. విదేశాల మీద ఆధారపడి, తన దేశీయులను అణచి వేసే విధానాలతో పరిపాలించి, చివరకు దేశం విడిచి పారిపోయి జీవచ్ఛవంలా బ్రతికే నియంతల పరిస్థితి ఎలా వుంటుందో తెలుసుకోడానికి మార్కోస్ జీవితమే తార్కాణం.'

హిమాచల్‌లో ఐ. రా. స. సర్వే

ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ పర్యాటక సంస్థ హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటన అవకాశాలపై బృహత్ ప్రణాళికలు సిద్ధం చేసేందుకుగాను ప్రత్యేక సర్వేలు జరపాలని నిశ్చయించింది. భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు ప్రపంచ పర్యాటక సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి అవసరమైన నిధులను ఐక్యరాజ్యసమితి అభివృద్ధి మండలి సమకూరుస్తుంది. ఇటువంటి సర్వే కార్యక్రమాలనే జమ్ము కాశ్మీర్‌లో కూడ జరపవలసిందిగా భారత ప్రభుత్వం కోరినప్పటికీ రెండో పథకానికి ఐక్యరాజ్య సమితి కేంద్ర కార్యాలయం నుంచి ఇంకా అనుమతి లభించలేదు. ఈ ప్రయోగం ప్రయోజనకరమని తేలితే దీన్ని హిమాలయ పర్వత ప్రాంతంలో అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తామని పర్యాటక శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. కె. గోస్వామి అన్నారు. ఈ శతాబ్దాంతానికల్లా చమురు, వాహనాల పరిశ్రమలు తమ మొదటి స్థానాన్ని పోగొట్టుకుంటాయని, పర్యటనే ప్రపంచంలో కెల్లా పెద్ద పరిశ్రమగా మారుతుందని ప్రపంచ పర్యాటక సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ విల్లి బాల్జ్ పార్ చెప్పారు. పర్యటన రంగంలోని ఒక ఆసక్తికరమైన విషయాన్ని వివరిస్తూ పర్యాటకుల సంఖ్య 1988లో ఎనిమిది శాతం మాత్రమే పెరిగిందని కాని వారి నుంచి ఆదాయం 23 శాతం పెరిగిందని ఆయన చెప్పారు. దీన్ని బట్టి పర్యాటకుల అత్యుత్తమ సేవలను ఆకాంక్షిస్తున్నారని అర్థమవుతుందని, అయినప్పటికీ ఆర్థిక శాఖ లెక్కింపులలో పర్యటన రంగానికి తగిన ప్రాముఖ్యం లేదని ఆయన అన్నారు. పర్యటన రంగం ప్రస్తుతం ఉన్న స్థితికి అభివృద్ధి చెందక పోయినట్లయితే విమానయాన పరిశ్రమ ఇంతగా పెరిగి ఉండేది కాదని ఆయన అన్నారు. పర్యాటక రంగంలో విశిష్ట సేవలు అందించేందుకుగాను పోట్ అత్యవసరమని, హోటళ్ళు, విమానయానం వంటి రంగాలలో ఎటువంటి గుత్తాధిపత్యం ప్రవేశించినా అది హానికరమైనదే అవుతుందని శ్రీ పార్ చెప్పారు.

డైలీ సీరియల్

ఉద్యోగపర్వం

- శ్రీకాంత్

4 "మనకు ఎన్నిగంటలకి పెట్టేస్తాడు?" అడిగాను నారాయణని.

"ఏమో! లోపల డాక్టర్ వున్నాడు. కాంపౌండర్‌ను అడిగితే పేషంట్లర్ని చూసినవర్యాత అనిచెప్పాడు. ఇంకా అంత్యం కావచ్చు, పదండి పోయి టీ తాగి వద్దాం" అనిలేచాడు నారాయణ.

ముగ్గురం ఒకచిన్నహోటల్లోకి కూర్చుని టీ ఆర్డరిచ్చాం.

"మాఅమ్మ నాయన నాన అవస్థలు పడి అప్పులుచేసి చదివించాడు అనంద్ బాబూ, చదువు పంపే దాలు ఉద్యోగ మొస్తుంది. కష్టాలన్నీ తీరిపోతాయి అనుకున్నాడు పాపం కాని అసలయిన కష్టాలు చదువుకున్న తర్వాతనే మొదలయినాయి" అన్నాడు నారాయణ. నారాయణ రాజారెడ్డి ఇద్దరూ క్లైతు కుటుంబాల నుండి వచ్చిన వాళ్ళు.

"ఏదయినాసరే కంగేమెడుగుమీద నాకు ఉద్యోగం రాకపోతే బతకడానికి ఎటువంటి ఆధారమూ లేదు. మీకు కనీసం కాస్తాకుస్తో భూమయినా వుంది" అన్నాను టీ తప్పిస్తూ

"మా భూమం గురించి యాలచెప్పకోల్లే, నాలుగుమూటలు విత్తనాలివ్వితేలే రెండు మూటలు పండుతాయి. ఎవ్వరూ కరువే, రెండేళ్ళ కొకసారి అదృష్టం దాగుండి వండితే అదంతా అప్పులకు సరిపోతుంది. బాంకులో అంతా అప్పుగానే కనిపిస్తాది అనంద్‌బాబు! ఒకసారి పట్నాల్లో వచ్చిచూడండి. ఎంతమంది తినడానికిలేక వస్తులు వండుకుంటూలో మా రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నం. కూలి పనిచెయ్యడానికి మర్యాద అడ్డువస్తుంది. చెయ్యకపోతేకడుపుకాలుతుంది. అందుకే పున్నపూర్నో కూరికిపోలేక బాంక్లో రిజ్జు తొక్కిరాళ్ళమోనిప్రయత్నాలుతున్నారుపీటన్ని టికోడుకొన్లాటలు, రగడలు, మజాగా దాలుపీటన్నీటిమధ్యసామాన్య జనం నలిగి పోతున్నారు. మాజిల్లాలో హత్యారాజకీయాలు పెరిగాయి. నాయకులు పెరిగారు జనం మాత్రం చిక్కిశల్యమైపోయారు. కడుపాన్ని చస్తున్నాం మెట్రోఅంటే గవర్నమెంట్ కడుపును పరిపరించేందుకు కార్డులో బ్యాంకాన్ని పంపించింది. వారు ప్రెసిడెంటింట్లో కోళ్ళుతినివెళ్ళిపోయాడు కార్డులో వారికార్డు పోయోటప్పుడు చేసిన దుమ్ము మాత్రం మాట మిగిలింది" అనే కథగా మాట్లాడాడు రాజారెడ్డి.

"అవును వాడిమాటలు నిజం!" అన్నారు నారాయణ.

ముగ్గురంలేచాం బిల్లునేనిస్తానన్నానాలో ఇవ్వనియ్యలేదు రాజారెడ్డి వచ్చిబస్సు త్రి బయట దెందీమీద కూర్చున్నాం.

పండ్రెండు గంటలకు కాంపౌండర్ వచ్చి మమ్మల్ని పిలిచాడు. ఆఫీస్‌లో మాకిచ్చిన పేపర్‌పైన పోటో అతికించి ఇచ్చాము. ఒకరొకర్నే సిరిని ఎక్కడబడు కొరిచాడు

కంటిపరీక్షను [illegible] వారు [illegible] పలకపై నలుగు వరుసల్లో ఇంగ్లీషులెటర్స్ వున్నాయి. పైవరసలో పెద్దవిగాను పోను పోను చిన్నవిగాను వున్నాయని,

కొద్ది దూరంలో నిలబెట్టి ఒక కన్ను మూసుకొని చదవమన్నారు. చివరి వరుసలోని అక్షరాలు చదవలేకపోయాను.

తరువాత డాక్టర్ స్టెతస్కోపు గుండెల మీద పెట్టి కాసేపు పరీక్ష చేసి పంపించాడు.

బయటికి వచ్చిన తర్వాత "మీరు మీవూరెళ్ళిపొండి మీ పూరి అడ్రస్ రిపోర్టు పంపిస్తాం ఇరవై రూపాయలివ్వండి అన్నాడు సంకోచంలేకుండా. మేము ఏమీమాటాడకుండా రసీదిచ్చాము. అడబ్బు తీసుకొని వాడు మరిమాటకాపీకివ్వండి" అన్నారు.

నేను టేబులోనుండిరెండురూపాయలు తీసాను "మీకిచ్చింది మేము ఐదుమంది పంచుకోవడ్లా! అందరి దగ్గర ఐదు రూపాయలు తక్కువ తీసుకోం" కానీం ఛాడు వాడు,

వాడికి కూడా సమర్పించుకొనిబయట పడ్డాం.

"చూడు ఆనంద్‌బాబు ఈ దోపిడి. మా హోళ్ళు పొద్దున్నుండి సాయంత్రం వరకు ఎండలో పంచిన పడుమెత్తకుండా పనిచేస్తే ఇచ్చేకూలి ఎనిమిదిరుపాయలు వీళ్ళకాలుమీద కాలువేసుకొని సంపాదిస్తాడు అంతకుపరిక్షల్లు వాడికివ్వకుండా లేకగబడాలనిపించింది. కాని మెడికల్ రిపోర్ట్‌లో ఏమయినా డొంకరుడుగుకుగా వ్రాస్తే నోటి ముందు కూడు సేలపాలవుతుంది" అన్నాడు నారాయణ దారగా.

"దీనికి మనమే ధైర్యపడుటకు కారణం మన అవసరాలు గడుపుకోడానికి వారిని ప్రోత్సహిస్తున్నాము. రూల్ ప్రకారం అయితే కండక్టర్ ఫస్టఎయిడ్‌లో శిక్షణ పొంది వుండాలి. కాని మనము డబ్బు ఇచ్చి దొంగ సర్టిఫికెట్ తెచ్చుకున్నాము ఇక్కడ వాడేదయినా లిటిగేషన్ పెడతాడేమోనని మామూలు ఇచ్చాం. మన బలహీనం అసరా చూచుకునేవాళ్ళు మనల్ని కాసిస్తున్నారు" అన్నానునేను.

"నిజమే మనమే చాలా మటుకు కార

నాస్థానంలో మీరుండవచ్చు. అయితే అంటూ ఆగి టేబుల్‌పైనున్న గ్లాస్‌లోని మంచినీళ్ళు తాగి మళ్ళీ చెప్పడం మొదలెట్టాడు.

"అయితే, మీకు తెలుసు, ప్రస్తుతం ఉద్యోగం రావడం ఎంత కష్టమో! ఇటువంటి పరిస్థితిలో అర్జీని మీదిరిదాను గుర్తించి మిమ్మల్ని ఆదరించింది ఇప్పటి నుండి ఇది మీ మాతృ సంస్థ దీనిగౌరవం మీదుకాపాడాలి అయితే పాలుతాగితల్లి రొమ్ముగుద్దే పనిమటుకు చెయ్యవద్దండి. టిక్కెట్లివ్వకుండా డబ్బు మింగేయడం ఇంకా అర్జీసికినష్టం వచ్చేపనులు చెయ్యకూడదు మీద ప్రూవ్ చేస్తే ఏదోఒక రోజు ఇచ్చిరంగా పట్టుపడతాడు అప్పుడు మేము ఎటువంటి కనికరం లేకుండా ఉద్యోగం పీకేస్తాం ముఖ్యమయిన విషయం ఏమిటంటే ప్రయాణికుడి మనకు రాజు వంటివాడు వారితో మర్యాదగా ప్రవర్తించడం నేర్చుకోవాలి మీద. అర్జీని అంటే పోరంబోకు సంస్థకాదు

దివిజన్ మానేజర్‌కు సంజాయిషీ వ్రాయవలసివుంటుంది, కళ్ళజోడు పెట్టుకొని గంభీరంగా వున్నాడు.

మేమంతా గబగబా నిల్చున్నాం.

"కూచుండి!" అంటూ గొంతు సవరించుకున్నాడు. ఒక్క క్షణం మాఅందరి వైపు చూసి" చూడండి మీరంతా బాగా చదువుకున్నవాడు. దాదాపు అందరూ గ్రాడ్యుయేట్లే, కొంతమంది యమ్.ఎ.

పవిత్రమయిన సంస్థ అని ప్రజల్లో నమ్మకం కలిగిందండి. ప్రస్తుతం కొన్ని డిపోల్లోమటుకే బాలు వున్నాయి మీకు ఏ డిపో సౌకర్యంగా వుంటుందో అక్కడికి వెళ్ళండి ఆ విషయాన్నీ బయట క్లర్క్‌కు చెపుతాను మీకు వారంలోజులు ట్రయినింగు వుంటుంది. ట్రయినింగ్ పూర్తయిఅయినవారికిపాజిటివ్‌కట్టిబ్యూటీలో ఖాయినవుతారండి. [illegible]

బయటకువచ్చి" ఈ పూర్తో కాలి అంటే చెయ్యండి సార్ నన్ను"అన్నాను క్లర్క్‌తో.

"వ్రాయకండి లక్ష్మీపురం పోతారా?" అని అడిగాడు!

లక్ష్మీపురం దగ్గరే గంటసేపు ప్రయాణం తరువాత మిగిలిన డిపోలన్నీ దూరం "సరే వెయ్యండిసార్"అన్నాను.

పని నిముషాల్లో అపాయింట్‌మెంట్ ఆర్డర్ టైప్‌చేసి ఇచ్చాడు.

ఇంటికివచ్చి అమ్మతో ఈ విషయం చెప్పాను.

"ఎలాఇబ్బందుల పడతావురా అక్కడ నీకు లండివనం?" అంది అమ్మ

దిగులుగా.

"కాన్నాళ్ళపనిచేసినతర్వాత ట్రాన్స్ఫర్‌కు ట్రైచేస్తాను. వీలుకాకపోతే మిమ్మల్నే అక్కడకు తీసుకెళతాను అన్నాను.

"ఎప్పుడు బయలుదేరుతున్నావు!" అంటిఅమ్మ.

"రేపు"

రాత్రికి నాకిష్టమయిన పాయసం చేసింది అమ్మ.

ఉదయాన్నే లేచి రెండు జతలబట్టలు ఒక దుప్పటి ఒక టవల్ ఒక టిఫిన్‌బాక్సు ఎయిర్ బ్యాగ్‌లో సర్దుకొని అమ్మ ఆశీర్వాదం తీసుకొని బయలుదేరాను. నేను బయలుదేరుతుంటే అమ్మ వెళ్లి ఇద్దరూ కన్నీళ్ళుపెట్టుకున్నారు నాక్కూడాకళ్ళలో నీళ్ళు తిరిగాయి.

మనసంతా దిగులుగా వుంది. కొత్త ప్రదేశం ఎక్కడుందాలో తెలియదు పొట్ట కోసం ఎన్నిపాట్లు పడాలో?

బస్సులో కండక్టర్‌కు అపాయింట్‌మెంట్ ఆర్డర్ చూపించగానే నన్ను టికెట్టుతీయలేదు.

లక్ష్మీపురం ఆనంతపురంకడపజిల్లాల సరిహద్దుల్లో వుంది గంటసేపు తర్వాత లక్ష్మీపురంలో దిగాను బస్టాండ్ కొత్తగా కట్టినట్లున్నారు దాగానే వుంది బస్టాండుకు అనుకొని గ్యారేజ్ డిపో మేనేజర్ ఆఫీస్ వున్నాయి.

బస్సుదిగి దిక్కులుచూస్తున్నాను "హలో! మీరు ఇక్కడికేవచ్చారా?" అంటూ ఒక అపరిచితుడువలకరించాడు.

అతన్ని ఎక్కడో చూసినట్లుంది "మీరూ?" అన్నాను.

"నా పేరుకుమార్. మిమ్మల్ని ఇంటర్వ్యూ టైమ్‌లో చూసాను. నేనిక్కడనే కండక్టర్‌గా చేరి రెండురోజులయ్యింది"

"నా పేరు ఆనంద్‌బాబు" పరిచయం చేసుకున్నాను.

"మీకు ఇక్కడశెలిసిన వారెవరయినా వున్నారా?" చేతిలోని బ్యాగును చూస్తూ ప్రశ్నించాడు కుమార్.

"లేదు" అన్నాను తల అడ్డంగా వూపుతూ.

"అయితే వచ్చి నా గుహలోనే వుండండి."

"గుహనా?" అన్నాను అర్థంకాక.

"గుహ అంటే గుహ కాదనుకోండి. గుహలాంటి రూమ్. గార్డెట్ లు రూమ్ టూవన్ పాట్టి గుహ అంటాము. తాగడానికి నీళ్ళు దొరకవు కాని మనకర్తం తాగడానికి పిటుకు నల్లులు దోమలు పుష్కలంగా వున్నాయి. ఏదో అవసరం కొద్దీ దూరిపోయాం త్వరలోనే వేరే రూమ్ వెదుక్కోవాలి" అన్నాడు నవ్వుతూ "నువ్వేమండి నేను వుంటాను ఆ గుహలోనే" అన్నాను నవ్వుతూ "మీకోరకిని మొత్తం నలుగురు మయ్యాం. అంతా

రూమ్ చూపిన తడుబాట కుమార్ చెప్పింది అక్షరాలా నిజమనిపించింది. అది నిజంగా గుహమే.

ఒక పొడుగాటి బండను చూపించి "అదే మన బాత్‌రూమ్ మొహం కడుక్కొనినా" అని చెప్పాడు కుమార్

నేను మొహం కడుక్కొనివచ్చాను.

"మీ సర్టిఫికెట్లు కండెక్టర్ లైసన్స్ తీసుకొని వెళ్ళి క్లర్క్‌ని కలవండి నేను ట్రైనింగ్‌లో వున్నాను. డూటీకుపోవాలి" అన్నాడు కుమార్.

"ఎలావుంది ట్రైనింగ్?"

"కనడోతూ దవెందుకు అడుగుతాడు, పోనిక పట్టండి మీకే తెలుస్తుంది" అన్నాడు కుమార్.

నేను సర్టిఫికెట్లు తీసుకొని కుమార్ వెంటనడిచాను. బస్టాండులోకి రాగానే బాడుస్సు తెడీగావుంది పోతాను క్లర్క్ మేడమీద వుంటాడు చూడండి" అని వెళ్ళిపోయాడు కుమార్.

వెళ్ళి క్లర్క్‌ని కలిసాను. ఆయన కండెక్టర్ లైసన్సు సర్టిఫికెట్లు చూసి ఒకవైపులో నేను తరోజునుండి చేరినట్లు రాసుకొని నన్ను సంతకం పెట్టమన్నాడు సంతకం పెట్టాను.

"ఇకనుండి సంతకం పెట్టినప్పుడల్లా కింద నీద్యాట్టి నెంబర్ కూడా వెయ్యాలి. నీపేరుకంటే బ్యాడ్జినంబర్ ముఖ్యం తెలిసిందా? వెళ్ళి యస్ టి బ (సీనియర్ ట్రావిస్ ఇన్‌స్పెక్టర్) గారిని కలవు కింద రూంలో వుంటాడు చూడు" అని చెప్పాడు క్లర్క్.

యస్ టి దగ్గరికివెళ్ళి నా విషయం చెప్పాను.

"సరే ఇప్పుడుపోకావా ట్రైనింగ్కి?" అని అడిగాడు.

"కొంచెం తలనొప్పిగా వుంది సార్ రేపటి నుంచి పోతాను" అన్నాను.

(కొంచెం వుంది)

విప్లవ భారతం

కాశ్మీర్ మంత్రివర్గం మార్పు?

జమ్ము కాశ్మీర్ మంత్రి వర్గంలో పెద్ద ఎత్తున మార్పులు జరిగేందుకు రంగం సిద్ధమైంది. మంత్రి వర్గ మార్పుల గురించి ఒక ప్రతిపాదన ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మార్పులు జరగాలని రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ), నేషనల్ కాన్ఫరెన్స్‌లోని యువజన వర్గం పట్టుబడుతున్నాయి. కాంగ్రెస్ (ఐ), నేషనల్ కాన్ఫరెన్స్‌లకు చెందిన మంత్రుల గురించి ఆయా పార్టీల కార్యకర్తలు తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి డా. ఫరూఖ్ అబ్దుల్లా ఈ ఆరోపణలను ఏ మాత్రం లక్ష్య పెట్టడం లేదు. అవినీతి ఆరోపణలకు గురయిన మంత్రులపై ఎటువంటి చర్య తీసుకోకుండా, తాత్సారం చేస్తున్నారు. అలాగే, రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) నాయకత్వం కూడ, పాత మంత్రులను తొలగిస్తే వారి స్థానంలో నియమించగల తమ ప్రతినిధుల జాబితాను ముఖ్యమంత్రికి అందజేయడం లేదు.

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి విచారకరమైన విషయమేమంటే, కాశ్మీర్‌పై సలహాదార్ల సంఖ్య ఎక్కువైపోయి సలహాలు పల్చబడిపోతున్నాయి. కాశ్మీర్ వ్యవహారాల గురించి ప్రధాన మంత్రికి వేరు వేరు వ్యక్తులు వేరు వేరు సలహాలు ఇవ్వడంతో స్వయంగా ఆయన కూడ ఎటూ తేల్చుకోలేని సంధిగ్ధ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మంత్రి వర్గమార్పు. అంటూ జరిగితే తప్ప వీలు లేదని, తద్వారానే ఆరోపణలు వచ్చిన మంత్రులందరినీ పక్కన పెట్టి కొత్త వారితో మంత్రి వర్గాన్ని ఏర్పరచవచ్చునని, ఆ పరిణామం రెండు పార్టీలకూ లాభదాయకం కాగలదని శ్రీ రాజీవ్ గాంధికి సూచన అందినట్టు తెలుస్తోంది. ఐతే ఇటువంటి తీవ్రచర్య తీసుకున్నట్టయితే రాగల ఇబ్బందుల గురించి కేంద్ర నాయకత్వం జాగ్రత్తగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

అంతరించనున్న సాగర్

ఆ పట్టణం పేరు సాగర్. రెండు శతాబ్దాల క్రితం అక్కడ నిర్మించిన 600 ఎకరాల జలాశయమే ఆ నగరానికి పేరునిచ్చింది.

ఈ సాగర నగరాన్ని చూసి ముచ్చటపడిన నెహ్రూ దానికి 'భారతదేశపు స్విట్జర్లాండ్' అని పేరు పెట్టారు.

ఐతే ప్రస్తుతం నగరం విస్తరిస్తుండడంతో సాగరం అంతరించిపోతున్నదని, సరస్సు స్థానంలో ఇప్పుడు అక్కడ ఒక మురుగు నీటి గుంట రూపొందుతున్నదని తెలుస్తోంది.

పది సంవత్సరాల క్రితం వరకూ సాగర్ సరస్సులో నీరు పుష్కలంగా ఉండేది. సరస్సు నయానానందకరంగా ఉండేది.

కాని ఇప్పుడు ఒక వైపు ప్రకృతి కోపం, మరోవైపు మనిషి స్వార్థం కలగలిసి సాగర్ స్వరూపాన్ని సవాల్ చేస్తున్నాయి.

సరస్సు చుట్టూ ఉన్న అటవీ ప్రాంతం తగ్గిపోతూ ఉండడంతో సగటు వర్షపాతం 60 అంగుళాల నుంచి 40 అంగుళాలకు పడిపోయింది. గత సంవత్సరం వర్షపాతం కేవలం 31 అంగుళాలు మాత్రమే నమోదయింది. నగరంలో జనాభా పెరుగుదల గురించి చెప్పనవసరంలేదు.

గత పది సంవత్సరాలుగా సాగర్ పౌరులు ఎప్పటికప్పుడు 'మా సరస్సును పునరుద్ధరించండి' అని కోరుతూనే ఉన్నారు.

శ్రీ మోతీలాల్ వోరా ముఖ్యమంత్రిగా మొదటిసారి పదవిని స్వీకరించినప్పుడు సరస్సులో పూడిక తీయించేందుకు రెండుకోట్ల 76 లక్షల రూపాయలు కేటాయించారు. కాని ఆయన ప్రభుత్వం పడిపోగానే ఈ పథకం కూడా రద్దయిపోయింది.

నీటి కొరత అనేది సాగర్ ప్రజల [illegible] విషయం. స్థల పురాణాన్ని బట్టి, సాగర్ ప్రజలు [illegible] కోసం తీవ్రంగా కటకటపడుతున్న సమయంలో లాఖా బంజా అనే గిరిజనుడు ప్రజోపయోగం కోసం ఈ సరస్సును నిర్మించాడని తెలుస్తోంది. తద్వారా ఆయన నగర ప్రజానీకం మొత్తంగా అంతరించి పోకుండా కాపాడాడని ప్రజలు భావిస్తారు.

వర్షాకాలంలో మాత్రమే ప్రవహించే బెలాస్ అనే స్థానిక సెలయేరు, సుర్తి సరస్సు అనే చిన్న జలాశయం. సాగర్ పౌరులనీటి అవసరాలను పూర్తిగా తీర్చజాలవు.

కాశ్మీర్‌లో నూతి తిరుగుబాటు ధ్వజం

దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోనూ, అన్ని పార్టీలలోనూ అసంతృప్తి ప్రజ్వలన పర్వం సాగుతున్నట్టుంది.

కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ యువజన విభాగంలో అత్యధిక సంఖ్యాకులు అగ్ర నాయకుడు డా. ఫరూఖ్ అబ్దుల్లా పై తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారు.

పార్టీ అధ్యక్షుడు డా. అబ్దుల్లాను "అసమర్థ నాయకుడు"గా అసంతృప్తి సభ్యులు అభివర్ణిస్తున్నారు. ఈ అసమ్మతి వర్గానికి యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు ముష్టాక్ అహ్మద్‌షోరా నాయకత్వం వహిస్తున్నారు. ఆయన ఫిబ్రవరి 1 న నేషనల్ కాన్ఫరెన్స్‌కు రాజీనామా చేసి డెమొక్రటిక్ ఫోరమ్ అనే కొత్త రాజకీయ సంస్థలో చేరారు.

యువజన విభాగంలో పొడసూపిన అసంతృప్తి నేషనల్ కాన్ఫరెన్స్ అధిష్ఠాన వర్గంలో కలవరం రేపింది. ఈ కొత్త సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పార్టీ సర్వశక్తులూ సమకూర్చుకుంటోంది.

డెమొక్రాటిక్ ఫోరమ్‌లో చేరిన వెంటనే శ్రీ షోరా దాని అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

ఎంతో కాలంగా శ్రీ అబ్దుల్లాను, ఆయన నాయకత్వంలోని మిశ్రమ ప్రభుత్వం పనితీరును తీవ్రంగా విమర్శిస్తూ ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యుడు శ్రీ కబాలి నివాస గృహంలో డెమొక్రాటిక్ ఫోరమ్ ప్రారంభోత్సవం జరిగింది.

మూడు నెలలలోగా ఇల్లు చక్కదిద్దు కోకపోతే డాక్టర్ అబ్దుల్లా రాజీనామా చేయక తప్పదని శ్రీ కబాలి హెచ్చరించారు. డాక్టర్ అబ్దుల్లా ప్రభుత్వ విధానాల పట్ల అసంతృప్తి చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు చాల మంది తనను సమర్థిస్తున్నారని శ్రీ కబాలి చెప్పారు.

ఈ పరిణామాల గురించి డాక్టర్ అబ్దుల్లాను ప్రశ్నించినప్పుడు "వాళ్ళకు వీలయినంత అవకాశం ఇద్దామనుకుంటున్నాను" అని అన్నారు.

ఐఐటి పరీక్షల్లో ప్రాంతీయ భాషలా?

దేశంలో ఇంజనీరింగ్, సాంకేతిక పరిజ్ఞానం రంగాలలో అత్యుత్తమ ప్రమాణాలతో విద్యను అందజేస్తుందనే ప్రతిష్ఠ పొందిన సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) దేశంలో ఐఐటిలు ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, ఖరగ్‌పూర్, కాన్పూర్ నగరాల్లో ఉన్నాయి. ఈ ఐదు ఐఐటిల్లో ప్రవేశానికి ఇప్పుడు సంయుక్త ప్రవేశ పరీక్ష జరుగుతోంది. ఈ ప్రవేశ పరీక్షను ఇక నుంచి ప్రాంతీయ భాషల్లో కూడ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రాంతీయ పక్షపాతాలకు తావివ్వవచ్చునని ఢిల్లీ ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.ఎం. స్వామి అభిప్రాయపడుతున్నారు. ఈ మధ్యనే జరిగిన వార్షిక స్నాతకోత్సవంలో మాట్లాడుతూ ప్రొఫెసర్ స్వామి ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇప్ప

Andhra Pradesh State Electricity Board

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్

టెండరు నోటీసు

నం. CE/KTPS/TI/Ten. 5/88-89

ఈ క్రింద గల పనులను చేయుటకై యిటువంటి పనులను నిర్వహించుటలో పూర్వానుభవంగల అర్హ మొబైల్ డాడీ బిల్డింగ్ పడ్డు షావుల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

i) పని పేరు : మహేంద్ర జీప్ ట్రక్ FJ 460 డీజెల్‌పై అవసరమైన మార్పులు చేర్పులుచేసి ఎం.ఎస్. 16 సీటర్ మినీబస్ బాడీని నిర్మించి బిగించుట (సీట్ ఫ్రీ ఖరీదుతో) చేరి 3 సంవత్సరాలు.

ii) ధరావత్తు సొమ్ము: టెండరు విలువలో 2½%

iii) స్పెసిఫికేషన్ ఖరీదు 1) వ్యక్తిగతంగా రూ. 106.50
2) పోస్టు ద్వారా: రూ. 126.50

స్పెసిఫికేషన్ ఖరీదు తిరిగి యివ్వబడదు.

పై మొత్తములకు సీనియర్ అకౌంట్సు ఆఫీసర్, కె.టి.పి.ఎస్. పాల్వంచ పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, పాల్వంచ బ్రాంచివద్ద చెల్లింపబడునట్లు తీసికొన్న క్రాసుచేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి టెండరు డాక్యుమెంట్లను పొందవచ్చును. నగదు లేదా మనియార్డర్లు అంగీకరించబడవు.

iv) టెండరు స్పెసిఫికేషన్లు 14-3-1989 వరకు అన్ని పని రోజులందును ఉ. 11 గం. నుండి సా. 4 గంటల వరకు జారీ చేయబడును.

v) టెండర్లు 15-3-89 నాడు మ. 1 గంట వరకు అందుకోబడును.

vi) టెండర్లు 15-3-89 నాడు సా. 4 గం.లకు తెరవబడును.

vii) వివరాలను చీఫ్ ఇంజనీర్/కె.టి.పి.ఎస్ (సైటు ఆఫీసు) కార్యాలయం నుండి అన్ని పనిరోజులందును పొందవచ్చును. తపాలా ఆలస్యములో గాని ఏ విధమైన ఆలస్యములకు ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

టెండరు డాక్యుమెంట్లు బదిలీ చేయబడవు.

ఏ కారణం తెలియజేయనవసరం లేకుండా టెండరును పూర్తిగా గాని, లేదా పాక్షికంగా గాని రద్దుచేయుటకు లేదా వాయిదా వేయుటకుగాని చీఫ్ ఇంజనీర్/కె.టి.పి.ఎస్. వారు అధికారం రిజర్వుచేసుకొని వున్నారు.

తంతి: THERMPOWER
టెలెక్స్: 423-203 KTPS-IN

(సం) ఎం. రామకృష్ణారావు
చీఫ్ ఇంజనీర్, కె.టి.పి.ఎస్, పాల్వంచ

విద్యుచ్ఛక్తిని ఆదాచేయండి-మీకు మరింత సేవచేయడానికి మాకు సహకరించండి

PRO/GS5(1)92/88-2

Andhra Pradesh State Electricity Board

టి.ఎల్.సి. సర్కిల్, హైదరాబాద్

లో మ. 3 [illegible] రోజు సా. 4 గంటలకు తెరవబడ[illegible]

క్రమ సంఖ్య	స్పెసిఫికేషన్ నం.	పని పేరు	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము
1)	TLCH/Civil/5/89	వార్షిక కాంట్రాక్టు పద్ధతి మీద స్టీలు నెట్లను ఉత్పత్తిదారుల వద్దనుండి టిఎల్‌సి స్టోర్స్/మాలాలీ వరకు మరియు నవరత్నగర్ రైల్వే స్టేషన్ నుండి టిఎల్‌సిస్టోర్స్/మాలాలీ వరకు రవాణా చేయుట.	4500/-
2)	TLCH/Civil/6/89	వార్షిక కాంట్రాక్టు పద్ధతి మీద సిమెంట్ ఉత్పత్తిదారుల ఫ్యాక్టరీల నుండి లయా టిఎల్‌సి స్టోరులకు సిమెంటును రవాణా చేయుట.	6,000/-
3)	TLCH/Civil/7/89	సాలార్జంగ్ మ్యూజియం హైదరాబాద్ సమీపం లోని ఇబ్రహీంపట్నం 132 కె.వి. సబ్‌స్టేషన్‌కు ప్రతిపాదించబడిన స్థలం చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం.	2,100/-

1) టెండరు స్పెసిఫికేషన్ అమ్మకంకు ఆఖరు తేది: అన్ని పనులకు 13-2-1989 నుండి 9-3-89 వరకు

2) టెండర్లు అందుకోబడు మరియు తెరవబడు తేది : 10-3-1989నాడు మ. 3 గం.ల వరకు అందుకోబడి అదేరోజు సా. 4 గం.లకు తెరవబడును.

3) ఒక్కొక్క టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు: వ్యక్తిగతంగా పొందగోరిన పక్షంలో రూ. 100/- పోస్టు ద్వారా పొందగోరిన పక్షంలో రూ. 110/-

4) చెల్లింపు చేయు పద్ధతులు: APSEB Current (Receipt) A/c No. 4 (A) of TLC Circle Hyderabad పేర్న తీసుకొన్న డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లింపబడాలి.

5) టెండరు స్పెసిఫికేషన్లు కొనుగోలు చేయకుండా కోట్ చేయబడిన టెండర్లు అంగీకరించబడవు.

6) ఇతర వివరాలు యీ కార్యాలయంలోని సాంకేతిక విభాగం నుండి పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీర్
టి.ఎల్.సి. సర్కిల్, హైదరాబాద్-500004

తంతి: SETLICON
ఫోన్: 232017

విద్యుచ్ఛక్తిని ఆదా చేయండి-మీకు మరింత సేవ చేయడానికి మారు తోడ్పడండి.

r No. PRO/GS 5(1)/97/88-2

Printed and Published for Nageswara Rao, Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-265/5, Gaganmahal, Domalguda, Hyderabad-29,
Editor: C.V. Rajagopal Rao, [Hyderabad],
Chief Editor: S. Radhakrishna,
Phones: Business: 68092, Editorial: 68037

సి.పి.డబ్ల్యు.డి, హైదరాబాద్

బంజారాహిల్స్ హైదరాబాదునందు గల సెంట్రల్ స్టోర్సు మెయింటెనెన్స్ పనికొరకు అమోదిత మరియు అర్హతగల ఉత్పత్తిదారుల నుండి సీలు చేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైద్రాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. II, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్ వారిచే 17-2-1989 నాడు మ. 3 గం. వరకు అందుకోనబడి అదేరోజు మ. 3-30 గం. తెరువబడును.

నమూనా : 20 టన్నుల కెపాసిటీ గల లోడ్డు వాహనములు బరువును తూచే బ్రిడ్జి Road Vehicle weigh bridge) సప్లయిచేసి నిర్మించుట. అంచనా విలువ రూ. 5,02,000/- ధరావత్తు సొమ్ము రూ. 10,040/- వరకు మరియు టెండరు ఫారములకు గాను రూ. 100 + అమ్మకపు పన్ను (వాపసు చేయబడదు) చెల్లించి ప్రస్తుతపు అదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుపరుస్తూ 15-2-1989 నాడు సా. 4గం. వరకుపొందవచ్చును.

davp 635 (1638)88

కొటేషన్లు కోరుతూ ప్రకటన

పాత వాహనము జీపు నెం. ఎటి కె 2158ను యాదగిరిగుట్టలో కొనుగోలు చేయుటకు సీల్డు కొటేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టెరికం, సిఇ డివిజన్ లబ్బీపేట, విజయవాడ వారిచే కోరబడుచున్నవి. వాహనమును టెరికం, సిఇ సబ్-డివిజన్ స్టోర్సు, పాండురంగ రోడ్డు, గాంధీనగరం, విజయవాడ-3 వద్ద ఉ 11గం నుండి సా 3గం వరకు అన్ని పనిరోజులలోనూ తనిఖీచేసుకొనవచ్చును.

సీల్డు కోటేషన్లు యీ దిగువ సంతకపు దారునికి తేది 28-2-1989 సా 3-00 గంటల వరకు అందుకొనబడి, అదేరోజు సా 3-30 గంటలకు తెరువబడును.

అఫర్‌లు తేది 31-3-1989 వరకు చెల్లుబాటులో ఉండును.

కాష్షను డిపాజిట్ క్రింద రు1500/- లను ఏదేని షెడ్యూలు బ్యాంకు వద్ద అకౌంట్స్ ఆఫీసర్, టెరికం, సిఇ డివిజన్, విజయవాడవారిపేర్న డ్రాచేసిన డిమాండు డ్రాఫ్టును కొటేషన్లతో జతపర్చి పంపవలెను.

No.12(95)A/TCDV/89/1902/ dt. 30-1-1989

సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్
టెండరు నోటీసు

ఈ క్రింద తెల్పిన పనులు చేయుటకుగాను అమోదిత మరియు అర్హత కాంట్రాక్టర్లనుండియును, ఎంఇఎస్ మరియు రాష్ట్రప్రభుత్వ్యాడి, రైల్వేలు, సిపడబ్ల్యుడిసకు చెందిన జాబితాలోగల కాంట్రాక్టర్ల నుండి ఐదు వేలు టెండర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. హైద్రాబాదు సెంట్రల్ డివిజన్ III. సి.పి.డబ్ల్యు.డి. కోఠి, హైదరాబాదు-500195 వారిచే 18-2-1989 నాడు మ. 3గంటల వరకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు ఖరీదు రూ.	అంచనా విలువ రూ.	ధరావత్తు సొమ్ము రూ.	కాలపరిమితి
1)	జగ్గయ్యపేట వద్ద గల సి.ఎస్.ఎ. టౌన్‌షిప్‌నకు 1988-89 సంలో వార్షిక మరామత్తులు మరియు నిర్వహణ. సబ్‌హెడ్ : పీరియాడికల్ మెయింటెనెన్స్	100/- +ఎస్.టి	1,08,465	2,712	3 నెలలు

టెండర్లు అదేరోజు మ. 3-30గం.కు తెరువబడును. ధరావత్తు సొమ్మును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. III. సి.పి.డబ్ల్యుడి హైద్రాబాదు పేర్న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు జమకట్టి అట్టి పొందిన పత్రాలను టెండరుతో పాటు పంపవలెను. లేదా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ యివ్వబడిన ఏదేని షెడ్యూల్డ్ బ్యాంక్‌లోడిపాజిట్‌యడ్‌కాల్ రిసీట్ రూపంలోనైనా జమకట్ట వలెను. షరతులు మరియు టెండరు ఫారములకు గాను అదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటును దాఖలుపర్చి రు. 100/- (నూరు రూపాయలు మాత్రం) + అమ్మకపు పన్ను చెల్లించి (వాపసు [illegible]

